


## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

కాలేశ్వరంపేట తెలంగాణ సంపాదన దోచుకున్నారు

కేంద్రం నుండి ఎంపీ బండి సంజయ్ నిధులు తీసుకురావాలి


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 8, మే 2025 | 16 పేజీలు


# కర్రె గుట్టల్లో.. భారీ ఎన్‌కౌంటర్

## 19 మంది మావోయిస్టులు మృతి



**జమ్మికుంట/హుజురాబాద్, 07, ( ప్రభాతవార్త) :** ఆపరేషన్ కగార్‌లో భాగంగా బచావో కరిగుట్టలు ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలు నేటికి పదహారు రోజుల తర్వాత భారీ విజయాన్ని సాధించాయి.కరి గుట్టల్లో భుదవారం మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.ఈ ఎదురుకాల్పుల్లో 19 మంది మావోయిస్టులు మృతిచెందారు.మృతుల్లో 8 మంది మహిళలు ఉన్నారు.మృతుల్లో మావోయిస్టు అగ్రనేతలు ఉన్నట్లు మొదట ప్రచారం జరిగింది.కానీ చత్తీస్‌గఢ్ పోలీసు అధికారులు దృవీకరించలేదు.మావోయిస్టు రహిత భారత్ ను చూస్తారని 2026 మార్చి కళ్లా మావోల అంతం తప్పదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటనకు అనుగుణంగా మావోల ఏరివేత షూరు చేసారు.

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో ఫార్వర్డ్ బేస్‌ల నిర్మాణం చేపట్టి వారిని కట్టడి చేసారు. అనంతరం బేస్ లను ఆధారంగా చేసుకొని అబూబ్ మఢ్ నేషనల్ ఏరియా పార్క్ లను చుట్టుముట్టి భారీ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో అనేక ఎన్ కౌంటర్లు జరిగాయి.దీంతో మావోయిస్టు మనుగడ కష్టమైన తరుణంలో మూడు దఫాలుగా చర్చల ప్రతిపాధన చేసారు.అయినా కేంద్ర చత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు చర్చలకు

**భారీగా ఆయుధాలు స్వాధీనం**

**మృతుల్లో 8 మంది మహిళలు**




# అప్రమత్తం

**నిఘా వర్గాల హెచ్చరికతో పోలీస్ శాఖ అలర్ట్**

**సామాజిక మాధ్యమాలపై దృష్టి**

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** భారత్, పాక్ యుద్ధ సన్నాహాలతో దేశమంతా అలర్ట్ ప్రకటించారు. కేంద్రం హెచ్చరికలతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఏ క్షణమైన ఎలాంటి ఉపద్రవం వచ్చిన ఎదుర్కునేందుకు సిద్ధంగా ఉండాలని పోలీస్ శాఖకు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు నిఘా వర్గాల సూచనలతో అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించింది.దీంతో ప్రజలలో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసేందుకు అధికారికంగా సమాచారం ఇవ్వడంతో పాటు ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోకుండా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే సందేశాలను నమ్మి ఎలాంటి ఉద్రేకాలకు లోనుకావద్దని సూచనలు చేశారు.సామాజిక మాధ్యమాల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దని సంయమనం పాటించాలని, అనుమానాస్పద వస్తువులు,వ్యక్తులు సంచరిస్తూ కనిపిస్తే స్థానిక పోలీసులకు సంచారం ఇవ్వాలని సూచించారు.ప్రతి పౌరుడు యూనిఫాం లేని



## పకడ్బందీగా పాఠశాల అభివృద్ధి పనులు

# పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**టిజిఈ డబ్ల్యూఐడిసి పనులపై సమీక్షించిన కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

విద్యార్థులకు అవసరమైన మోలిక వసతులు కల్పిస్తూ పాఠశాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని!! జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హ!!ర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో టిజిఈ డబ్ల్యూఐడిసి!! అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు. జి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనులు, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనుల పురోగతి వివరాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ!! జిల్లాలో మాడల్ స్కూల్స్, గురుకులాలు,

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### కాళేశ్వరంపేట తెలంగాణ సంపాదన దోచుకున్నారు

### కేంద్రం నుండి ఎంపీ బండి సంజయ్ నిధులు తీసుకురావాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



రైతుల పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కాళేశ్వరం పేరిట తెలంగాణ సంపాదన టిఆర్ఎస్ నాయకులు దోచుకున్నారని అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నిర్వహించిన సమావేశంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నిన్నటి రోజు కెటిఆర్ బండి సంజయ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజలకు అర్థమయ్యేలా చెప్తే దానిని బిజెపి బిఆర్ఎస్ వక్రీకరించి ప్రచారం చేస్తున్నారన్నారు. కెటిఆర్, బండి సంజయ్ మాటలు కోటలు దాటుతున్నాయి అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే గత అసెంబ్లీ సమావేశంలో చెప్పడం జరిగిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా దుబారా ఖర్చు చేయకుండా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం జరిగిందన్నారు. ఆడంబరాలకు పోకుండా ప్రతినిత్యం 18 గంటల కష్టపడుతున్నామన్నారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు వారు కట్ కట్ చేసి ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. మేము రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ లు పెడితే బిఆర్ఎస్, బీజేపీ వారు వాట్స్ అప్ యూనివర్సిటీ లు ఏర్పాటు చేశారన్నారు. దుబాయ్ కేంద్రంగా విద్వేషపు వాట్స్ అప్ యూనివర్సిటీ లు ఏర్పాటు చేశారన్నారు. గతంలో బిఆర్ఎస్ వారు ధనిక రాష్ట్రం అంటే బిజెపి వారు ఎందుకు ఖండించలేదన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచే మార్గాలు ప్రజా ప్రభుత్వంలో చేపడుతుంటే మీరు అడ్డుకట్ట వేస్తున్నారు అన్నారు. కంచ గచ్చి భూమల విషయంలో కూడా ప్రభుత్వం పై ఆరోపణలు చేశారన్నారు. కిషన్ రెడ్డి కంచ గచ్చి భూముల విషయం పై సోషల్ మీడియా లో పెట్టిన పోస్టాలను ఎందుకు తీసివేశారు అని ప్రశ్నించారు. బీజేపీ అసమర్థత కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుంది అన్నారు. బండి సంజయ్ కేంద్రం నుండి నిధులు తీసుకురావడం లేదన్నారు. రోడ్డు వేసామని గొప్పలు చెప్తున్నారు మీరా రోడ్డు వేసి టోల్ ద్వారా డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. బిసి కుల గణన మేము చేస్తే కుల సర్వే అంటున్నారు. బిజెపి బిఆర్ఎస్ ఏం మాట్లాడుతున్నారో వారి విజ్ఞత కే వదిలేస్తున్నాం అన్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్లు గా దేశమంతా కుల గణన చేయాలన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడం జరిగింది అన్నారు. బిఆర్ఎస్ బిసి ల కుల గణనలో ఎందుకు పాల్గొనలేదు అన్నారు. ఆనాడు ధర్నా చేస్తే 50 మంది ఎంపీలు, 15 రాష్ట్రాల బీసీ సంఘం నేతలు రావడం జరిగింది అన్నారు. ఎస్సి వర్గీకరణ అమలు చేయడం జరుగుతుంది అన్నారు. కవిత బిసి లకు నాయకత్వం వహించాలని అవసరం లేదు అన్నారు. ఆర్టీసీ బస్సు లో ఉచిత ప్రయాణం, 500 సిలిండర్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం హయంలో ఏ రంగానికి కూడా పాలసీ లేదన్నారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని రంగాలకు పాలసీ లు చేస్తున్నాం అన్నారు. మీరు హెలికాప్టర్ వాడితే తప్పులేదు.. మా మంత్రులు వాడితే తప్పా అన్నారు. మీ నాన్న హెలికాప్టర్ ఎక్కి కరీంనగర్ సిరిసిల్లలో దిగవచ్చు కానీ మా మంత్రులు వాడితే మీకు నచ్చడం లేదా అన్నారు. మీకు ఇంత అహకారం ఎందుకు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి పెరిట ముందుకు పోతే చూస్తూ ఓర్వలేక పోతున్నారు. అన్నారు. బండి సంజయ్ నిన్నటి రోజున ఎల్లారెడ్డి పేటలో కేంద్ర మంత్రిగా మాట్లాడినా మాటలు ఖండిస్తున్నాం అన్నారు. బండి సంజయ్ వాస్తవాలు తెలుసుకోవాలి అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేయడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ హయంలో 2021 22 లో మే 6 వరకు 1215 మెట్రిక్ టన్నుల, 202223 లో మే 6 వరకు 32915 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే ,ప్రజా ప్రభుత్వంలో 202324 మే 6 వరకు 91560 మెట్రిక్ టన్నుల ధాన్యం, 2024 ఇప్పటి మే 6 వరకు 112405 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రైతులు తేడాను గమనించాలి రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు అన్నారు. వర్షానికి తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేశామన్నారు. సన్నం వడ్లను కూడా కొనుగోలు చేయడం జరుగుతుంది అన్నారు. తూకం వేసిన మూడు రోజుల్లోనే రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుంది అని తెలిపారు. జిల్లా కలెక్టర్ నాయకత్వంలో వడ్ల కొనుగోలు వేగంగా కొనసాగుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సూర్య దేవరాజు, గొప్ప దేవయ్య వెల్మల స్వరూప, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కర్రెగుట్టల్లో భారీ ఎన్ కౌంటర్

మొదటి పేజీ తరువాయి..

నో చెప్పాయి. పరిస్థితి దాటిపోతుందన్న తరుణంలో సేఫ్ జోన్ కోసం మావోయిస్టులు అగ్రనేతలు కరిగుట్టలకు మకాం మార్చారు. ఆపరేషన్ కరిగుట్టలు చేపట్టిన భద్రతా బలగాలు విస్తృత కూబింగ్ చేపట్టాయి. నేటికి 16 రోజులైంది. ఇప్పటి వరకు 30 మావోయిస్టులు మృతిచెందారు.

### గుట్టలపైనే బలగాలు

కర్రెగుట్టల పైకి చేరుకున్న భద్రతా బలగాలు అక్కడే మకాం వేసాయి. తాత్కాలికి బేస్ ను ఏర్పాటు చేసి నిత్యం కూబింగ్ ఆపరేటర్ చేపడుతున్నారు. హెలికాప్టర్ డ్రోన్ల ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేస్తూ మావోయిస్టు బంకర్లను స్థావరాలు గుర్తించి వాటిని నిర్వీర్యం చేస్తున్నారు. ఇప్పటికే చాలా గుట్టలను తమ ఆధీనంలోకి తీసుకున్న బలగాలు మరింత దూకుడుగా ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో ఎన్ కౌంటర్లు చోటుచేసుకుంటున్నాయి. కాగా మృతిచెందిన 22 మందిలో 19 మృతదేహాలను స్వాధీనం చేసుకొని వాటిని బీజాపూర్ తరలించారు. ఎన్ కౌంటర్ ను సిఆర్పీఎఫ్ డిజి జ్ఞానేంద్ర ప్రతాప్ చత్తీస్గఢ్ ఎడిజి నక్సల్స్ ఆపరేషన్ వివేకానంద సిన్హా సిఆర్పీఎఫ్ ఐజి రాకేష్ అగర్వాల్ బస్తర్ ఐజి సుందర్ రాజ్ పర్యవేక్షిస్తున్నారు.

## అప్రమత్తం....

మొదటి పేజీ తరువాయి..

పోలీస్ లాగా బాధ్యతగా మెదలాలని సంక్లిష్ట పరిస్థితులను, అసాంఘిక శక్తులు తమకు అనుకూలంగా మలుచుకునేందుకు ప్రయత్నిస్తాయని అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. దేశ సరిహద్దుల్లో సైనికులు చేస్తున్న పోరాటానికి ప్రజలు సహకరమందించేలా ఉండాలని ఉద్దేశాలకు లోనుకావద్దని సూచనలు జారీ చేశారు. మతసామరస్యం పాటిస్తూ అన్ని వర్గాల ప్రజలు సంయమనం పాటించాలని అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ కరీంనగర్ జిల్లా పోలీస్ శాఖకు సహకరించాలని పుకార్లను నమ్మడం, వాటిని వ్యాప్తి చేయడం వంటి చర్యలకు పాల్పడవద్దని పేర్కొన్నారు.

## పకడ్బందీగా పాఠశాల అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి..

జడ్పి ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలో టిజిఈ డబ్ల్యూఐడిసి ద్వారా చేపట్టిన అదనపు తరగతులు, సైన్స్ ల్యాబ్ నిర్మాణం, కాంపౌండ్ వాల్ వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వం మంజూరు చేసిన యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు ప్రారంభించాలని , నిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయాలని అన్నారు. రామగుండం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిన్నోవేషన్ పనులు పూర్తి చేయాలని అన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయం క్రింద గోదావరిఖని పీజీ కళాశాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు టెండర్ ఒప్పందం పూర్తి చేసుకుని మే 20 నాటికి పనులు ప్రారంభించాలని అన్నారు. జిల్లాలో చేపట్టిన చిల్డ్రన్ హోమ్ నిర్మాణంలో పురోగతి సరిగ్గా లేకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశిత సమయంలో పనులు పూర్తయ్యేలా ప్రత్యేకంగా పర్యవేక్షి ంచాలని కలెక్టర్ సూచించారు.!! కోటి పది లక్షల రూపాయలతో చేపట్టే ఐటిఐ ఇన్నోవేషన్ పనుల టెండర్లు పూర్తి చేసి 5 నెలల వ్యవధిలో పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఈఈ!! టిజిఈ డబ్ల్యూఐడిసి అనితా శింగనాథ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు

**-గృహ నిర్మాణ కార్పోరేషన్ ఎండి వి.పి.గౌతమ్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

నిరుపేదలైన అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండీ వి.పి.గౌతమ్ పేర్కొన్నారు. బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండీ వి.పి.గౌతమ్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, అలాగే దరఖాస్తుదారుల పరిశీలన ప్రక్రియపై అన్ని మండలాల ఎంపిడిఓలు, ఏఈలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండీ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లు అర్హులకే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా ఉండాలని, ఇందిరమ్మ ఇళ్లు 600స్క్వేర్ ఫీట్ కన్నా ఎక్కువ కాకుండా, 400స్క్వేర్ ఫీట్కన్నా తక్కువ కాకుండా ఇళ్లు నిర్మించాలన్నారు. ఇంటి నిర్మాణానికి ఒక దఫా డబ్బులు కూడా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ అయ్యిందన్నారు. ఇళ్ల నిర్మాణానికి నూతన పద్ధతులు (కొత్త టెక్నాలజీ) లను ఉపయోగించాలని, వాటిపై అవగాహన పెంపొందించాలని సూచించారు. ఒకటో విడతలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో పురోగతి బాగుందని, పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల మార్కింగ్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని, ఎప్పటికప్పుడు సర్వే చేసిన వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల అర్హుల ఎంపిక కోసం చేపట్టిన సర్వేను వేగవంతం చేయాలన్నారు. అలాగే స్వచ్ఛ భారత్ మిషన్ కింద పైలట్ గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాల మంజూరుకు పోర్టల్లో వివరాలను నమోదు చేయాలన్నారు. అంతకుముందు జిల్లాలోని లింగాలఘనపురం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జరుగుతోన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్ సందర్శించి, పరిశీలించారు. అలాగే జిల్లా కేంద్రంలోని వార్డు నంబర్1లో, లింగాల ఘనపురం మండలంలోని వనపర్తి గ్రామంలో నిర్వహిస్తోన్న రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియను తనిఖీ చేశారు. అదే విధంగా జిల్లా కేంద్రంలో గల మోడల్ ఇంటి నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, సకాలంలో లబ్ధిదారులకు ఇళ్లను అందించాలన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, ఫార్మాట్ పత్రంతో వివరాలను పక్కాగా నమోదు చేయాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సరైన విధంగా నిర్వ హించాలని, ఆ పత్రా లను కూడా అత్యంత జాగ్రత్తగా భద్రప రచాలని ఆదేశిం చారు. ఈ పరిశీలన, సమీక్ష సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ మాత్రు నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్టీఓ గోపీ రాం, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చైతన్య కుమార్, అన్ని మం డలాల ఎంపిడిఓలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# త్రాగు నీటికి సమస్యలు రాకుండా పకడ్బందీ చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలో ఎక్కడా త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వేసవి కాలంలో త్రాగు నీటి సరఫరాపై అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మిషన్ భగీరథ సోర్స్ గా త్రాగు నీటి సరఫరా చేయాలని, అనవసరంగా బోర్లు వేయవద్దని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఇతర నీటి వనరుల పై ఆధారపడాలని అన్నారు. త్రాగు నీటి కోసం పంచాయతీ వద్ద అందుబాటులో ఉన్న నిధుల అత్యవసరంగా వాడుకోవాలని అన్నారు. వేసవి కాలంలో ఎక్కడ త్రాగు నీటి సరఫరా కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలో ఎక్కడ త్రాగు నీటి ఇబ్బందులు వచ్చినా ఎంపీడీవోలు వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్ రావు, ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నప్పటికీ చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు తెలుపడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక అంజ లో ఉన్నదని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుకాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు స్థానిక ఏ బీ కన్వెన్షన్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ పరిశీలకులు కత్తి వెంకట స్వామి, అంజన్ కుమార్ పాల్గొన్నారు. మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..దశాబ్ద కాలం పోరాటం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవేదన కాంగ్రెస్ పార్టీ పట్ల క్రమశిక్షణ కు నిదర్శనం. కాంగ్రెస్ పార్టీ నష్టపోతామని తెలిసినా విద్యార్థులు, యువకుల బలిదానాలు కు ముగింపు పలకాలని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సోనియా గాంధీ నిర్ణయం తీసుకున్నారు. ఓ బీ సీ లకు జనాభా కు అనుగుణంగా రిజర్వేషన్ కల్పించాలని, కుల గణనతో వారికి న్యాయం చేయాలని రాహుల్ గాంధీ కుల గణన సంక్షేమంలో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి నీ మించిన నాయకుడు ఎవరు లేరు..సిలిండర్, ఉచిత గృహ విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, రుణ మాఫీ కల్పిస్తున్నాం. దేశంలోని, రాష్ట్రంలో కూడా బీజేపీ రుణ మాఫీ చేయడం లేదు. బీ ఆర్ ఎస్ రుణ మాఫీ చేయలేమని చేతులు ఎత్తేశారు. రైతులకు అండగా నిలవాలని రెండు లక్షలు పంట రుణ మాఫీ కోసం 21 వేల కోట్లు కేటాయించారు. పంట రుణ మాఫీ గ్రామంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వివరించడం ధైర్యం తో తీసుకున్న నిర్ణయం. పథకాల అమలుకు ఎదురయ్యే ఆర్థిక సమస్యలు వివరించడం అభినందించదగ్గ విషయం. అభివృద్ధి చేస్తున్న ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోతున్నాం. సమన్వయ లోపం ఎక్కడ ఉందో గుర్తించి, పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. రాహుల్ గాంధీ ప్రధాని గా చూడాలంటే రాష్ట్రంలోనీ అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ గెలవాలి.. రత్నాకర్ రావు నేను ఇద్దరం అభివృద్ధిలో పోటీ పడ్డం..అని గుర్తు చేసుకున్నారు

# సామాజిక అంశాలపై అవగాహన

కొడిమ్యాల, ప్రభాతవార్త:

కొడిమ్యాల మండలం చిట్యాల గ్రామంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం వారు సైబర్ నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాలు, మూఢనమ్మకాలు, గల్ఫ్ ఏజెంట్ల మోసాలు, షీ టీం పై అవగాహన, సీసీ కెమెరాలు యొక్క ఉపయోగాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ సందీప్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని ఎవరు కూడా సైబర్ నేరగాళ్ల మాయమాటలు నమ్మి మోసపోవద్దని ఎవరైనా మోసపోయినట్లయితే 1930 నెంబర్ కి ఫిర్యాదు చేయాలని అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఏర్పాటు తో గ్రామాలలో ఏ సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలని ఉన్నత విద్యను అభ్యసించడానికి కృషి చేయాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని ప్రభుత్వం, పోలీస్ విభాగం తరపున అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. వాహనదారులు మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని వాహనాలు నడిపే ముందు హెల్మెట్ ధరించాలని అన్నారు. గ్రామాలలో అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనబడినట్లయితే జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు వివరించారు. చిన్నచిన్న తగాదాలు పెట్టుకుని తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని నేర రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రజలు కృషి చేయాలని సూచించారు. మంత్రాలు, తంత్రాలు, మూఢనమ్మకాలు నమ్మవద్దని గ్రామాల్లో ఏ సమస్య ఉన్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియజేయాలని లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు చేరుకుంటారని ఎస్ఐ సందీప్ అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పోలీస్ కళాబృందం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పారుపల్లి శివారులో అగ్ని ప్రమాదం

**- 10 ఎకరాల పామాయిల్ తోట, 5 ఎకరాల వరి కుప్ప దగ్ధం**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని పారుపల్లి శివారులో బుధ వారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ అగ్ని ప్రమాదంలో 10 ఎకరాల పామాయిల్ తోట, 5 ఎకరాల వరి కుప్ప దగ్ధం అయ్యింది. ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరిగిందా... లేక మరెవరైనా నిప్పంటాచారో అనే విషయం తెలియాల్సి ఉంది. ఈ అగ్ని ప్రమాదంలో వేల్పుల రవి, చల్ల సదికి సంబంధించిన 5 ఎకరాల వరి కుప్పలు పూర్తిగా కాలిపోయాయి. అంతేగాకుండా మంటలు వ్యాపించి పక్కనే ఉన్న రాపల్లి సురేందర్‌కు చెందిన 10 ఎకరాల పామాయిల్ తోటలోని 302 చెట్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి. విషయం తెలుసుకున్న రైతులు హుటాహుటిన అక్కడికి చేరుకొని మంటలను నియంత్రించారు. అప్పటికే చాలా నష్టం వరకు నష్టం జరిగింది. నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు.

## జర్నలిస్టు కుటుంబానికి తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ వ్యవస్థాపక రాష్ట్ర నాయకుల పరామర్శ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

సీనియర్ జర్నలిస్టు, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ తండ్రి రాజమల్లు దశదిన కర్మకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్వల్ దుర్గం నగేష్ పరామర్శించారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చినరాత్ పల్లి గ్రామంలో హాజరై బందెల రాజమల్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని నెలల క్రితం రాజశేఖర్‌కు యాక్సిడెంట్‌లో కాలు విరుగగా, కొన్ని నెలల వ్యవధిలో ఆయన తండ్రి మరణం ఎంతో దురదృష్టకరమని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ మొక్కవోని ధైర్యంతో సమాజానికి మేల్కొల్పే విధంగా ఉండాలని, వారి తండ్రి ఆత్మకి శాంతి కలగాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సమత సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు దుర్గం విశ్వనాథ్, గూడూరు లవన్ కుమార్, చందనగిరి శివ తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## తాడిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి గాయం

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం సూరయ్య పల్లి గ్రామానికి చెందిన వంగల శంకర్ తాడి చెట్టు మీద నుండి క్రిందపడి గాయపడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వృత్తిలో భాగంగా శంకర్ తాడిచెట్టు ఎక్కికీ అనుకోకుండా కిందపడడంతో కాలు, చెయ్యి, తలకు నడుముకు గాయాలయ్యాయి. స్థానికులు గమనించి ఆస్పత్రికి తరలించారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడు మృతి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం కెసిఆర్ నగర్ కు చెందిన ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండేపల్లి గ్రామంలోని కెసిఆర్ నగర్ కు చెందిన తాడూరి రామ్ కుమార్ అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు చేసుకున్నాడు. వృత్తి రీత్యా జిరాక్స్ మెకానిక్ గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత కొద్ది రోజుల నుండి సరైన ఉపాధి లేక, ఆర్థిక ఇబ్బందులు తాళలేక జీవితం పై విరక్తి చెంది ఉరివేసుకొని మృతి చెందాడు. మృతునికి ముగ్గురు పిల్లలు, భార్య ఉన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ట్రైన్ కింద పడి యువకుడి ఆత్మహత్య

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



ఇంటర్ సిటీ ట్రైన్ కింద పడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన జమ్మికుంట రైల్వే స్టేషన్ లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... ఇల్లందకుంట మండల కేంద్రానికి చెందిన దార మొగిలి - రాజేశ్వరి దంపతుల కుమారుడు ధార ఐలేష్ ( 25 ) సికింద్రాబాద్ వెళ్తున్న ఇంటర్ సిటీ ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఉదయం నుండి ఆత్మహత్య చేసుకోబోతున్నట్లు వాట్సప్‌లో స్టేటస్ పెట్టుకున్నట్లు మిత్రులు తెలిపారు. యువకుని మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## దొంగతనం కేసుల్లో నిందితునికి జైలు శిక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో 2024లో నమోదైన రెండు దొంగతనం కేసుల్లో నిందితుడైన ఖమ్మంకు చెందిన గుర్రం కోటేశ్వర్ రావుకు జడ్జి జైలు శిక్ష, జరిమానా విధించారు. రెండు కేసుల్లో నేరం నిరూపణ కావడంతో కోటేశ్వర్‌రావుకు 10 నెలల 4 రోజుల జైలు శిక్ష, 4వేల రూపాయల జరిమానా ఇస్తూ జడ్జి తీర్పు ఇచ్చారు. సాక్షులను సక్రమంగా కోర్టులో హాజరు పరిచి నేరస్తునికి శిక్ష పడటంలో కీలక పాత్ర పోషించిన కోర్టు కానిస్టేబుల్ మహేందర్‌ను పోలీసు అధికారులు అభినందించారు.

## ఉరివేసుకొని యువతి ఆత్మహత్య

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్ గ్రామానికి చెందిన నర్ల త్రిష (21) ఇంటిలో జరుగుతున్న చిన్న చిన్న విషయాలకు మనస్థాపానికి గురై మంగళవారం రాత్రి ఇంటి పక్కన గల రేకుల షెడ్ లో గల ఇనుపరాడ్డుకు మంచం నవారుతో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. తల్లి వరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చిర్ర సతీష్ తెలిపారు

# బుద్ధ పూర్ణిమ మహోత్సవాన్ని విజయవంతం చేద్దాం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త : ప్రపంచ మానవాళి చరిత్రలో అత్యంత గొప్ప ఆధ్యాత్మిక గురువు తథాగత గౌతమ బుద్ధిని జన్మదినం వైశాఖ పౌర్ణమి సందర్భంగా ఈనెల12న మెట్పల్లిలో నిర్వహించనున్న బుద్ధ పూర్ణిమ మహోత్సవమును విజయవంతం చేద్దామని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం కోరుట్ల లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహోత్సవ కరపత్రాలను అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర నాయకులు బలిజ రాజరెడ్డి, వుయ్యాల నర్సయ్యలతో పాటు నిర్వహకులు వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ బుద్ధ భగవానుని జ్ఞానాన్ని 84 వేల స్థూపాలపై చెక్కించి అనేక శిలాశాసనాల ద్వారా వ్యాప్తి చేశారని సమత, ప్రజ్ఞ, కరుణ ద్వారా కామ, క్రోధ, లోభ, అసూయ ద్వేషాలను జయించే సత్యాన్ని గ్రహించిన మౌర్య చక్రవర్తి అశోకుడు, విశ్వజ్ఞాని బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ డు బౌద్ధం స్వీకరించారని స్వేచ్ఛ సమానత్వం సోదరభావంను ప్రభోదించేది బౌద్ధమని భాస్కర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో నవయాన బుద్దిస్ట్ సొసైటీ అధ్యక్షులు దయ్య రఘువీర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, ఎన్ ఎచ్ఎఫ్ అధ్యక్షులు షాహెద్ మహ్మద్ షేక్,ఆపీస్ అంబేద్కర్ సంఘాల డివిజన్ అధ్యక్షులు వుయ్యాల శోభన్,మాల మాదిగ కుల సంఘాల అధ్యక్షులు పొట్ట లక్ష్మణ్, శనిగారపు రాజేష్ ప్రధాన కార్యదర్శి బలిజ సంతోష్ నాయకులు గొరుమంతుల సత్తయ్య, నీరటి నరేందర్, సామల్ల వేణు, గాలి నరేష్, మారంపల్లి నర్సయ్య, ముత్తయ్య,రాజయ్యలు తదితరులు పాల్గొన్నారు.




## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన సంపత్, వినయ్ శర్మ

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయి న్యూ లైఫ్ హాస్పిటల్.. లో చికిత్స పొందుతున్న రాజేశ్వరి అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అవసరం అని డాక్టర్ చెప్పడంతో కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయి బాబా దేవాలయం పూజారి వినయ్ శర్మ, సామాజిక సేవకులు కోటగిరి సంపత్ విషయం తెలుసుకొని మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి స్వచ్ఛందంగా రక్తదానం చేశారుఅత్యవసర సమయంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచిన వినయ్ శర్మ, కోటగిరి సంపత్ లను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ..ఉదయ్ కుమార్, యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## విదేశీయులను వారి దేశాలకు పంపించాలని ఆర్డీవోకు ఫిర్యాదు

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్లలో పలు ప్రాంతాల్లో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ విదేశీయులను గుర్తించి వారి దేశాలకు పంపించాలని కోరుట్ల పట్టణంలోని ఆర్డిఒ కు బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో ఇటీవల పాకిస్తాన్, బంగ్లాదేశ్ నుండి అక్రమంగా ప్రవేశించిన వలసదారులు ఉన్నారన్న అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని, వీరి వల్ల భద్రత సమస్యలు భవిష్యత్తులో సామాజిక అవాంఛనీయతలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. వలసదారులుగా వచ్చి అక్రమంగా నివాసముంటున్న విదేశీయులను గుర్తించి వారి ఆధారిత పత్రములను వివారణ చేసి వారిని చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని వారిని వారి దేశాలకు పంపించవలసినదిగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజన్ అధికారి గారిని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇందూరి తిరుమల వాసు, సుదవేని మహేష్, అధ్యక్షులు ఎర్ర రాజేందర్, ఒల్లోజి నగేష్, సాడిగే మహేష్, కలాల సాయి చందు, మేకల గణేష్, దమ్మ సంతోష్, మండల నాయకులు రాజేందర్ రెడ్డి ప్రశాంత్, రాహుల్ గౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తక్కువ యూరియా వాడి సాగు ఖర్చులు తగ్గించుకోవాలి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



రైతులు ప్రధానంగా తక్కువ యూరియాని వాడుతూ సాగు ఖర్చులు తగ్గించుకోవాలని శాస్త్రవేత్తలు డాక్టర్ పి. గోప్యా నాయక్, వైస్.స్వాతి లు అన్నారు. మండలంలోని నాగుపేట గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరం మేరకు తక్కువ రసాయనాలు వాడాలని, నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ రమేష్, ఏవో లావణ్య, హార్టికల్చర్ రజిత, పిఎసిఎస్ చైర్మన్ సీనియర్ సింగిరెడ్డి నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన లోక బాపురెడ్డి


మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలం లోని తొంబర్రావుపేట్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ..బద్దం రాజరెడ్డి గత కొద్దిరోజులుగా ఆరోగ్యం బాగాలేక చికిత్స తీసుకొంటూ మంగళవారం రోజున మరణించారు. రాజిరెడ్డి పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ..రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట జగిత్యాల జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఒద్దినేని హరి చరణ్ రావు, కథలాపూర్ మండలం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్దినేని నాగేశ్వర్ రావు, కేడీసిసి డైరెక్టర్ రమేష్ రెడ్డి,మేడిపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల శాఖ అధ్యక్షులు అంకం సాగర్, గుండ్ల పెల్లి గ్రామ మాజీ సర్పంచ్ సంపత్ కుమార్, నక్కల తిరుపతి,నల్ల గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆపరేషన్ సింధూర్ సక్సెస్ కావాలని కొండగట్టు అంజన్న సన్నిధిలో పూజలు

మల్యాల, ప్రభాతవార్త:



పాకిస్తాన్ ఉగ్రవాదులపై మొదలైన యుద్ధం విజయవంతం కావాలని, మన సైనికులకు, దేశ ప్రజలకు ఎటువంటి ప్రాణ నష్టం కలగకూడదని. ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని మల్యాల మండల బిజెపి నాయకులు బుధవారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం మాట్లాడుతూ, పాకిస్తాన్ కి బుద్ధి చెప్పే విధంగా ఇండియన్ ఆర్మీ సోల్జర్స్ ముందడుగు వేసిన తీరు గర్వకారణమని అన్నారు. భారత్ ప్రధాని మోడీ ,అలాగే అమిత్ షాకు కొండగట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని కోరినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. బొట్ల ప్రసాద్ ,మాజీ ఎంపీటీసీ కొల్లూరు గంగాధర్. కె ల్లేటి రమేష్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. యాగండ్ల లక్ష్మీనారాయణ. కోను శ్రీనివాస్. నులుగొండ సురేష్. పిల్లి రాజశేఖర్. పొన్నం సాయికుమార్. సామ మైపాల్. మల్లేశం యాదవ్. హరీష్. ఆనందం. సంతోష్. గంగాధర్. శ్రీధర్ గౌడ్. హర్షవర్ధన్. గౌతమ్. సాయి. నీలం రవి. పరశురాములు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ


మేడిపల్లి, ప్రభాతవార్త :



మేడిపల్లి మండలంలోని కాచారం గ్రామంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ గారి సహకారంతో బత్తుల పద్మకు రూ. 40వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కాగా మేడిపల్లి మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. లబ్ధిదారుని కుటుంబం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు దేశెట్టి గంగాధర్, ఉపాధ్యక్షులు బర్ల గంగాధర్, బర్ల అనుదీప్, మ్యాదరి రాజి రెడ్డి, పానుగంటి రాజేష్, బదుగు పోచన్న, బదుగు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

కథలాపూర్ ప్రభాతవార్త



కథలాపూర్ మండలం దుంపేట గ్రామంలో కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారు గా భావించే స్వయంభువు గా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జాతర మహోత్సవ కార్యక్రమంలో భాగంగా, బుధవారం పుణ్యాహవాచనము,శ్రీ విశ్వక్సేన ఆరాధన,మహాగణపతి పూజ, మాతృక ఆరాధన,మృత్ సంగ్రహణము,అంకురారోపణ కార్యక్రమము శ్రీ గరుడ ఆవాహనము గరుడ కళ్యాణము స్థాపిత దేవత హవనము ..శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా భక్తుల సమక్షంలో కనుల పండగగా జరిగింది , సాయంకాలము శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ కార్యక్రమము గ్రామ పురవీధుల్లో అత్యంత వైభవంగా కొనసాగింది. స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అక్రమ ఇసుక పట్టివేత

గంగాధర,ప్రభాత వార్త:



గంగాధర మండలం కురిక్యాల గ్రామం లో బుధవారం మోతె వాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఇంచార్జ్ ఎస్ ఐ స్వాతి తెలిపారు. అక్రమ ఇసుక రవాణా తో సంబంధం ఉన్న నాలుగురిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఇసుక అక్రమ రవాణా కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# ప్రకృతి విపత్తుతో ధ్వంసమైన తుంగూరు జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల

బీర్ పూర్ ప్రభాతవార్త.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో ప్రకృతి విపత్తు వలన ఈదురు గాలుల బీభత్సవం వలన పాఠశాలలకు భారీగా నష్టం వాటిలిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి తెలిపారు. బుధవారం రోజు పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందించడానికి పాఠశాలకు విచ్చేసినటువంటి ప్రధానోపాధ్యాయులకు పాఠశాల పరిసరాలు బాత్రూం గదులు, స్టేజ్ పైన ఉండే రేకులు పూర్తిగా ఊడిపోయి విడిపోయి ఎగిరిపోయి దూరంగా చిందర వందరగా పడిపోయిన దృశ్యాలే కనిపించాయి. ఎంతో ప్రాయసపడి కొద్దిరోజుల క్రితం పూర్వ విద్యార్థుల కృషితో చందాల సేకరించుకొని నిర్మించుకున్న స్టేజి నిర్మాణం ప్రకృతి విపత్తుల ధ్వంసం కావడం చాలా బాధాకరంగా ఉందని, చాలా ఖర్చుతో నిర్మించిన బాత్రూం గదులు ఇదురుగాలుల వలన చెట్టుకొమ్మలు విరిగిపడి ధ్వంసం అయినట్టు పైన ఉండే రేకులు పూర్తిగా ఊడిపోయి చిందరవందరిగా అయిపోయాయని దీనివలన పాఠశాలకు తీరని నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రకృతి విపత్తులో ధ్వంసమైన పాఠశాల పరిస్థితిని జిల్లా విద్యాధికారులు, మండల రెవెన్యూ అధికారులు పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి ధ్వంసం అయిన పాఠశాల పునర్ నిర్మాణం సహాయపడే విధంగా కృషి చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల పరిస్థితి చూసిన చూసిన గ్రామ యువకులు కోరుచున్నారు. వీలైనంత తొందరగా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పాఠశాల ప్రారంభం కంటే ముందుగా ధ్వంసం అయిన పాఠశాలను పూర్తిగా మరమ్మత్తులు చేపిస్తే పాఠశాల ప్రారంభం తర్వాత విద్యార్థులకు సహకారంగా ఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ ప్రజలు యువకులు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుచున్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తుంగూరు ప్రభుత్వ పాఠశాల

బీర్పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం తరఫున ఘనంగా సన్మానించారు. పదవ తరగతి ఫలితాల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులలో రెండవ స్థానంలో 100శాతం ఫలితాలు సాధించడం ఉపాధ్యాయుల కృషి ఫలితమే అనీ తెలిపారు. 500 మార్కులకు పైన 11 మంది విద్యార్థులు సాధించరని వారిలో బి.హర్ష 576, వి.సువిన్న రాణి 556, ఎన్.మహేష్543, బి.రామ్ చరణ్ 542, వై.సాత్విక్541, యు.వైష్ణవి536, ఏ నవ కృష్ణ525, జి నావాసాహిత్518, డి.ప్రణీత్517, ఎన్ .రిషి కుమార్512, వై.నవదీప్506 మార్కులు సాధించారనీ ప్రదనోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల కటోర శ్రమ ఉపాధ్యాయుల కృషి తల్లిదండ్రుల మద్దతుతో ఇంత పెద్ద విజయం సాధించడం సాధ్యమైందని భవిష్యత్తులో విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో నిలవాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని మంచి స్థాయిలో నిలిచి తమ చదువుకున్న పాఠశాలకు మంచి గుర్తింపును తీసుకు వస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులను ప్రభుత్వం వెంటనే ఎత్తి వేయాలి

సిఎం ముఖ్య సలహాదారుకు విజ్ఞప్తి చేసిన మహంకాళి రాజన్న

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాము లో తెలంగాణ ఆర్టీసి కార్మికులపై, ఉద్యమ కారులపై రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా పెట్టిన కేసులను మన ప్రభుత్వం ఎత్తివేయాలని ముఖ్యమంత్రి ముఖ్య సలాహాదారు వేమ్.నరెందర్ రెడ్డి కి జగిత్యాల ఉద్యమకారుడు మహంకాలి రాజన్న విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ లో స్వయంగా ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆర్టీసి సమస్యల పట్ల కార్మికులు 2019లో చేసిన సమ్మె కాలంలో పోలీసులు అన్యాయంగా అక్రమ కేసులు పెట్టారని ఆయన ఆరోపించారు. జగిత్యాలలో మూడు కేసుల ద్వారా 43 మంది, ఇలా రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో అనేక మంది తప్పుడు కేసులతో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రాష్ట్రంలోని ఇలాంటి అన్ని అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి బాధిత కార్మికులను, ఉద్యమకారులను ఆదుకోవాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోస పడుతున్నారు

దావ వసంత సురేష్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త.



జగిత్యాల మండలం నెలలు గడుస్తున్నా వరిధాన్యం కొనుగోలు చేయట్లేదని రైతులతో కలిసి చలగల్ రహదారిపై బైఠాయించి నిరసన తెలియజేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా జగిత్యాల నియోజకవర్గం లోని తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులు బిఆర్ఎస్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు .

## అకాల వర్షం తో అన్నదాతలకు తీవ్ర నష్టం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా లో తెల్లవారుజామున కురిసిన భారీ వర్షం కారణంగా చలగల్ మోరపెల్లి తాటిపెల్లి తదితర గ్రామాల్లో కల్లాలో ఉన్న ధాన్యం తడిసింది అకాల వర్షం తో అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లింది కల్లాల్లో ఆరబోసీన ధాన్యం తడిసి పోయింది అకాల వర్షాలు వలన అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు .

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్ర సచివాలయంలోఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిల్లా శ్రీధర్ బాబు ని మాజీ సీనియర్ మంత్రి వర్యులు గోడిశెల రాజేశం గౌడ్ కలిసి మాజీ శాసనసభ్యులు మాజీ శాసనమండలి సభ్యుల సంబంధించి ఆరోగ్య చికిత్స సంబంధిత సమస్యల పై అఖిల భారత సర్వీసుల తరహాలో చికిత్స విధానాన్ని అమలు చెయ్యాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందివారితో పాటు మాజీ మంత్రులు సుద్దల దేవయ్య. నేరెళ్ల ఆంజనేయులు గౌడ్ వున్నారు.

# జగిత్యాల వార్త

## హరిత హోమ్స్ కాలనీ అధ్యక్షులుగా హరికిరణ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



హరిత హోమ్స్ కాలనీ అధ్యక్ష, కార్యవర్గ ఎన్నికలు బుధవారం జరుగగా ఆ కాలనీ అధ్యక్షులు గా భైరం హరికిరణ్ ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి రాజమల్లయ్య ప్రకటించారు. అలాగే ప్రధాన కార్యదర్శి గా సమిండ్ల రాజేష్, కోశాధికారిగా కాసం రాజశేఖర్, ఉపాధ్యక్షులు గా బీమనాతి లక్ష్మణ్, సహాయ కార్యదర్శి గా ధాత్రిక రాజు, గౌరవ అధ్యక్షులుగా నూనే శ్రీనివాస్ ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి ప్రకటించారు. గౌరవ సలహాదారులుగా రాజమల్లయ్య, రమేష్ నియమితులయ్యారు. నూతన కార్యవర్గం రెండు సంవత్సరాలపాటు కొనసాగుతుందని ప్రకటించారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మిషన్ శిక్షణ ప్రారంభం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జగిత్యాల నగర సేవా ప్రముఖ ఎలగందుల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కార్యాలయంలో ఈరోజు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈ కుట్టుమిషన్ శిక్షణ కేంద్రంలో మహిళలు మూడు నెలలు ట్రైనింగ్ పొందుతారు.ఆ తర్వాత సర్టిఫికెట్స్ ఇవ్వబడుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్,నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్,జుబీశి నగర ఉపాధ్యక్షులు తవుటు రామచంద్రం, జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, జిల్లా కోశాధికారి మామిడాల రాములు, సహకోసాధికారి అనపురం శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త;



జిల్లా కేంద్రం రాంబజార్ లోని వాసవి మాత ఆలయంలో వాసవి మాత జయంతి సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, ఉత్సవమూర్తికి పల్లకి సేవ, ఫల పంచామృత అభిషేకం, వసంత రుతువులో లభ్యమయ్యే, ఆమ్ర, పలరసాభిషేకం, దాదాపు 500 మంది సామూహిక కుంకుమార్చన లో పాల్గొన్నారు. సభాపతి బ్రహ్మశ్రీ తిగుల్ల విష శర్మ కుంకుమార్చన ఘనంగా జరిపించారని, అనంతరం మహా అన్నప్రసాదం అందించారు. సామూహిక కుంకుమ పూజలో పాల్గొన్న సువాసిన్లకు లక్కీ డ్రా ద్వారా 11 మందిని ఎంపిక చేసి బహుమతులు ప్రధానం చేశారు. ఈ నాటి కార్యక్రమంలో ఆలయ కార్యవర్గం, మాతలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సంబరాలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో బానసంచా, పేల్చి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం, సీట్ల పంపకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్ నగర అధ్యక్షులు జిట్ట వేణి అరుణ్ కుమార్ జగిత్యాల జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్ జిల్లా కోశాధికారి మామిడాల రాములు భజరంగ్ దాల్ కన్వీనర్ పాదం మహేందర్ విశ్వ దుర్గం కృష్ణ శిశిశి స్వయం సేవకులు బిజెపి సీనియర్ నాయకులు హిందూ సంఘాలు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ భద్రతా ప్రమాణాలతో ప్రాణాలకు భరోసా

### ఎన్పీడీసీఎల్ ఎస్ఈ శాలియా నాయక్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:





విద్యుత్ లైన్లలో పనిచేసే కార్మికులు, ఉద్యోగులు బాధ్యతతో పనిచేస్తూ, ఉన్నతమైన విద్యుత్ భద్రతా ప్రమాణాలు పాటిస్తే విద్యుత్ ప్రమాదాలను పూర్తిగా నివారించి విలువైన ప్రాణాలు రక్షించుకోవచ్చని,ఇతరుల ప్రాణాలు కూడా రక్షించవచ్చని జగిత్యాల జిల్లా ఎన్పీడీసీఎల్ ఎస్ఈ శాలియా నాయక్ పేర్కొన్నారు.విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా మెటుపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి విద్యుత్ కార్మికుల అవగాహన సదస్సులో ఎస్ ఈ ముఖ్య అతిథిగా పాల్గొని,పలు సూచనలు, జాగ్రత్తలు తెలియచేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్షేత్ర స్థాయిలో పనిచేసే కార్మికులు హెల్మెట్,సేఫ్టీ బెల్ట్ ధరించి,ఎర్త్ డిశ్చార్జ్ రాడ్ వేసుకొని పనికి ఉపక్రమించాలని,పని చేయవలసిన ఫీడర్ పై సరియైన లైన్ క్లియర్ తీసుకోవాలని,రెండు ఫీడర్ల క్రాసింగ్ లు దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు.తోటి ఉద్యోగులతో సమన్వయంతో పని చేయాలని,విద్యుత్ వినియోగదారులను కూడా జాగృతం చేసే బాధ్యత విద్యుత్ ఉద్యోగులు తీసుకోవాలని అన్నారు.రైతులు వ్యవసాయ పంపు సెట్లకు ఫైబర్ బాక్స్ లు అమర్చుకునేలా చూడాలని, ప్రజలు ఇంటి ఆవరణలో బట్టలు ఆరవేయడానికి దండెము కొరకు జీఐ వైరు వాడవద్దని, తడిబట్టలకు ఇన్సులేషన్ పాడైపోయిన వైరింగ్ తగిలితే షాక్ వల్ల మరణం సంభవిస్తుందని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఎవరైనా షాక్ గురైతే రక్షించాలన్న ఆత్రుతతో వారిని తాకరాదని, ఏదైనా కర్ర సహాయంతో విడదీయాలని సూచించారు.మెటుపల్లి డీఈ గంగారాం మాట్లాడుతూ..రైతులు తమ పంటలను అడవి పందుల బారి నుండి రక్షణ కొరకు అక్రమంగా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయడం నేరమని, చేపల వేటకు కరెంటు వాడవద్దని, ఒకవేళ అలాంటి సంఘటనలు మా దృష్టికి వస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మనుషులు,మూగ జీవాల ప్రాణాలు చాలా విలువైనవని తెలిపారు.విద్యుత్ పరికరాల ఆవిష్కర్త కు సన్మానం..విద్యుత్ కార్మికుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని వారు రోజువారి పనిలో ఉపయోగించే వివిధ విద్యుత్ పరికరాల ఆవిష్కర్త అల్లాడి ప్రభాకర్ ను ఎస్ఈ శాలియా నాయక్ సమావేశంలో అభినందించారు.స్తంభాలు ఎక్కే స్లిప్పర్లు,వంగిన స్తంభాలు సరిచేసే పరికరం,అత్యవసర మొబైల్ ట్రాన్స్ఫార్మర్ ట్రాలీ తదితర ఆవిష్కరణలు విద్యుత్ సంస్థ లో కార్మికులకు ఎంతో సహాయకారిగా ఉన్నాయని అన్నారు.కార్యక్రమంలో భాగంగా డాక్టరేట్ పొందిన అల్లాడి ప్రభాకర్‌ను శాలువాతో సత్కరించారు.ఈకార్యక్రమంలో ఏడీఈ మనోహర్,ఏఈలు అమరేందర్,రవి,అజయ్, వినీత్, సతీష్,సంతోష్, ప్రదీప్,శివకుమార్,సబ్ ఇంజినీర్ లు,కార్మిక నాయకులు లక్ష్మణ్, రవి,సురేష్, శ్రీధర్,అనంతం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వరల్డ్ అథ్లెటిక్స్ డే నిర్వహణ

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త:



పట్టణంలోని అంబేద్కర్ మినీ స్టేడియంలో బుధవారం మే 7న వరల్డ్ అథ్లెటిక్స్ డే సందర్భంగా జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలను జిల్లాలోని 10 సెంటర్లలో ప్రారంభించినట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి తెలిపారు. విద్యార్థులు ప్రతిభ ఆధారంగా వారికి మెరిట్ పార్టిసిపెసన్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది.ఈ పోటీల ముఖ్య ఉద్దేశం మారుమూల గ్రామాల విద్యార్థుల నుండి నాటి తరం ఆటలను ఆడిపిస్తూ చిన్న చిన్న ఆటలతో విద్యార్థులను అథ్లెటిక్స్ వైపు మళ్ళించే విధంగా తయారు చేయాలని సంకల్పంతో ఇండియన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అసోసియేషన్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా స్థాయి ఏకకాలంలో పోటీలను జిల్లాలోని వివిధ 10 సెంటర్లలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముత్తయ్య రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లల్ని చిన్నచిన్న ఆట పాటలతో క్రీడాకారులుగా విద్యార్థులను తయారు చేయాలని సంకల్పంతో ప్రతి ఒక్కరూ క్రీడాకారులను ప్రోత్సహించాలని, గెలుపు ఓటములు సమానత్వంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ఉపాధ్యక్షులు గజల్లి రాందాస్, మరిపెల్లి కార్తీక్ బి. కొమురయ్య, బి.అంజయ్య, కే. గంగాసాగర్, సిహెచ్. శంకర్, బానిష్,ఎల్ శ్రీకాంత్ రెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు,ఓఆర్ఎస్‌ల పంపిణీ

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పటణం లో వాసవి మాత జయంతిని పురస్కరించుకొని మెట్ పల్లి పట్టణంలోని వాసవి క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్డు , పండ్లు , ఒఆర్ఎస్ జ్యూస్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు పాల్గొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షులు కొండూరి రాజేష్ ,మాజీ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ ,కొత్త నవీన్ ,ముక్క నరేష్, జిల్లా నవీన్, చాడ సురేష్, చిటికెశి రంజిత్,పత్తి శివపాల్, కోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి సైనికుల్లాగా పనిచేయాలి


మిర్యాలగూడ, మే 7 ప్రభాతవార్త

ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పార్టీ బలోపేతానికి పనిచేయాలని టిడిపి జాతీయ పార్టీ క్రమశిక్షణకమిటి సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మిర్యాలగూడమండలం తుంగపాడ్ గ్రామంలో పార్టీ పరిశీలకులు మండల వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులుచిలకల వెంకన్నయాదవ్ అధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సజ్జల రామానుజన్‌రెడ్డి,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు మచ్చ సైదులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పశువైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

### మండల పశువైద్యాధికారి డాక్టర్ మనీషా

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండల పరిధిలో పాడి రైతులు పశువైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి కొమ్మెర మనీషా పటేల్ పేర్కొన్నారు.మండలంలోని చౌలమద్ది గ్రామంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని బుధవారం మెటుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కూన గోవర్ధన్ ప్రారంభించారు.ఈసందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ మాట్లాడుతూ..ఆవులు,గేదెలు, దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని,ఈవ్యాధి వైరస్ వల్ల వచ్చే అంటువ్యాధి అని,వ్యాధి సోకిన పశువులకు గాలి ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు.అలాగే టీకా వేయించడం వల్ల పాల ఉత్పత్తి తగ్గడం,గర్భ స్రావం వంటివి జరగవని, ఇట్లాంటి అపోహలు మాని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న ఈ ఉచిత గాలి కుంటు నివారణ కార్యక్రమాన్ని వినియోగించుకొని వ్యాధి నిర్మూలనకు తోడ్పాడలని కోరారు.మూడు నెలల వయస్సు దాటిన దూడలకు,ఆవులు, గేదెలకు టీకాలు వేయించాలని సూచించారు.ఈకార్యక్రమంలో పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య,రమాదేవి,మురళి, ఖాజా,ఆఫీస్ సబ్ ఆర్డినేట్ చిరంజన్,దిలీప్, మోహన్,పాడి రైతులు శేఖర్,సంజీవ్ పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## హుండీ సొమ్ము ఎత్తుకెళ్లిన నిందితుడు అరెస్ట్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని పోలేరమ్మ ఆలయంలో హుండీ పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డ నిందితుడు చెప్యాల నర్సింహా ను బుధవారం అరెస్ట్ చేసి అతని నుండి రూ.3100/నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు.వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని బస్ డిపో ఏరియా లో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ లు విజయ్,ప్రణయ్ లు అతడిని పట్టుకొని విచారించగా..తన పేరు చెప్యాల నరసింహా,సిద్దిపేట జిల్లా కి చెందిన వాడను అని చెప్పడం జరిగింది. ఇతను చెంచల్ గూడ జైలు నుండి మూడు రోజుల కిందటే విడుదల అయి, పట్టణంలోని పోలేరమ్మ గుడిలోని హుండీనీ ఇనుప రాడ్ సాయంతో పగలగొట్టి అందులోని నగదు 3500/ రూపాయలు దొంగతనం చేశానని నేరం ఒప్పుకోగా,అతడిని అదుపులోకి తీసుకొని,అతని జేబులో నుండి 3100/ రూపాయల నగదు ఉండగా.ఇట్టి డబ్బులు గుడిలో దొంగతనం చేసిన డబ్బులే అని చెప్పగా వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్ ఐ పేర్కొన్నారు.పోలేరమ్మ గుడి పూజారి శేఖల్ల కృష్ణ మోహన చారి పిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదుచేసి,రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఐ తెలిపారు.కాగా ఖరుదు గట్టిన దొంగను చాకచక్యంగా పట్టుకున్న ఎస్.ఐ కిరణ్ కుమార్,పెట్రోలింగ్,బ్లూ కోల్ట్ సిబ్బంది విజయ్,ప్రణయ్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,మెట్పల్లి డీఎస్పీ రాములు,సిఐ అనిల్ కుమార్ లు అభినందించారు.

## వైభవంగా వాసవి మాత జయంతి ఉత్సవం

మెట్‌పల్లి టౌన్,ప్రభాతవార్త:



వాసవీ మాత జయంతి సందర్భంగా మెట్పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని వాసవి కన్యకపరమేశ్వరి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈసందర్భంగా ఉత్సవ విగ్రహానికి పంచామృతాభిషేకం,నవగ్రహ పూజ,కలశ పూజ,యజ్ఞం కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే కార్యక్రమానికి వచ్చిన మహిళలకు వాసవి మాత విగ్రహాలను అందించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి,ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు,దేవాలయ అధ్యక్షుడు చాడ సురేష్,చాడ చందు,గంప శ్రీనివాస్,కట్కం శంకర్,ఎల్మి రవి, దొంతుల లక్ష్మీనారాయణ,కొత్త నవీన్,చిట్టిమల్ల శ్రీనివాస్,కోట కిరణ్ కుమార్,జొన్న శ్రీనివాస్, పంపట్టి అమర్నాథ్,ఎలగందుల సంతోష్, నరేంద్రుల రవి,తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుకు హాజరైన కలెక్టర్ ఇలా త్రిపాఠి

నకిరేకల్ .ప్రభాతవార్త .మే0 7

బుధవారం నకరికల్లు మండలం చందంపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. భూములకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే రాష్ట్రప్రభుత్వం పైలెట్ మండలం నకిరేకల్ గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల లో దరఖాస్తులు ఇవ్వాలని ఆమె చెప్పారు.



సిరిసిల్ల వార్త

# సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికి అందాలి

ఇల్లంతకుంట,ప్రభాత వార్త:

ప్రతి పథకం అందరికి అందేలా కృషి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ అన్నారు. ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా రహీంఖాన్ పేట,వెల్జీపూర్, ఓబులాపూర్ గ్రామాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలన్నే ఉద్దేశంతో ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం అన్నారు. అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ వర్గాల కోసం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు చేరేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తమ సమస్యలు ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా పంపించాలని,వాటిని పరిశీలించిన వెంటనే ఆయా గ్రామాలకు అధికారుల బృందంతో వచ్చి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తామని సూచించారు. వారానికి మూడు రోజులు గ్రామాల్లో పర్యటిస్తే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.కాగా మూడు గ్రామాల ప్రజలు అనేక సమస్యలను ఎమ్మెల్యే దృష్టి దృష్టికి వెళ్లారు. అనంతరం వెల్జీపూర్ లో నిర్మించ తలపెట్టిన అంగన్ వాడీ కేంద్ర భవనానికి భూమి పూజ చేశారు..ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఫారూక్, ఎంపీడీఓ శశికళ, సీఐ మొగిలి, ఎస్సై శ్రీకాంత్, ఎంపీఓ శ్రీనివాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు జీవనజ్యోతి,ఐకేపీ ఏపీవో కె.వాణిశ్రీ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి,ఎలగందుల ప్రసాద్, సురేందర్ రెడ్డి, బి.శంకర్,గుండ వెంకటేశం, కేశవరెడ్డి, వీరేశం, కంకణాల రాంప్రసాద్, ఎం.బాల్ రెడ్డి, పర్షరాములు, స్వామిరెడ్డి, బొజ్జ శ్రీనివాస్,బాలయ్య పాల్గొన్నారు.

# సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

నిరుద్యోగ యువతీ యువకులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేసి అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు అందజేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం బుధవారం డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగులు సబ్సిడీ రుణాలు పొందాలంటే సిబిల్ స్కోర్ తప్పనిసరి పెట్టడంతో నిరుద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఆశలు పెట్టుకుని నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తులు చేసుకుంటే సిబిల్ స్కోర్ నిబంధన పెట్టడం ద్వారా ఎంతోమంది నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు కోల్పోయే అవకాశము ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు గతంలో ఏ ప్రభుత్వం పెట్టని నిబంధన పెట్టి నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు చల్లడం సరికాదన్నారు. నిరుద్యోగులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి సబ్సిడీ రుణాలు అందజేయడానికి ఇలాంటి నిబంధనలు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బ్యాంకులకు సంబంధం లేకుండా నేరుగా ప్రభుత్వమే రాజీవ్ యువ వికాసం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సబ్సిడీ రుణాలు అందజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరుద్యోగ యువత పక్షాన మాల మహానాడు ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు.

# ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు పూజలు

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం గోపాలరావు పల్లె గ్రామంలో ట్రాక్టర్ యూనియన్ సభ్యులు గ్రామ దేవతలకు పూజలు చేసి,మొక్కులు సమర్పించారు.ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురిసి,పంటలు బాగా పండా లని,గ్రామస్తులు ఆరోగ్యంగా ఉండాలని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేసి మొక్కుకున్నారు.ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ సభ్యులు,గ్రామస్తులు తదితరులున్నారు.

# పేదలకు సీఎం సహాయ నిధి వరం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామశాఖ అధ్యక్షుడు చందు ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆరెపల్లి బాలు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఒక వరంలా మారిందని పేర్కొన్నారు.కార్పొరేట్ స్థాయి వైద్యం చేయుంచుకోలేని పేదలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తుందని అన్నారు.చెక్కు మంజూరుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అద్యక్షుడు టోనీ లకు లబ్దిదారులు తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మునిగే ప్రభాకర్,నందగిరి ఆంజనేయులు,మహేష్,తక్కల్ల ఆంజనేయులు,గణేష్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలి

గంభీరావుపేట, ప్రభాతవార



_:ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ రజిత ఆదేశించారు. బుధవారము గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ల్యాబ్ రిపోర్టులు, ఫార్మసీ రికార్డులు మరియు ఆసుపత్రిలోని అన్ని రకాలకు చెందిన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఏఎన్ఎంలు, సూపర్వైజర్లతో ఆస్పత్రిలో సమావేశం నిర్వహించారు. సాధారణ ప్రసవాలు, ఎన్సిడి డయాబెటిక్, క్యాన్సర్ మరియు చిన్నపిల్లలకు సంబంధించిన టీకాల గురించి అవగాహన కల్పించారు. కొత్తపల్లి సబ్ సెంటర్ పనితీరు తక్కువగా ఉందని హెచ్చరించారు. కార్యక్రమంలో డి ఐ ఓ సంపత్ కుమార్, లింగన్నపేట వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, సిహెచ్ఓ రమేష్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# 20 న జరిగే హిందూ ఏక్త యాత్రను విజయవంతం చేయాలి

వీర్నపల్లి ప్రభాత వార్త:



మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మాలత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో బుధవారం రోజు హిందూ ఏక్తా యాత్ర పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది కరీంనగర్ ఎంపీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హనుమాన్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే హిందూ ఏక్తా యాత్ర కరీంనగర్ లో ఈ సంవత్సరం మే 22 వ తేది గురువారం సాయంత్రం నాలుగు గంటలకు మొదలవుతుంది సమాజంలో హిందువులపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవాలంటే హిందువులు ఏకతాటిపైకి వచ్చి సంఘటితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, ఉపాధ్యక్షులు మాడుగుల లింబద్రి, బండారి మహేష్, సి హెచ్ ప్రశాంత్,బోడ వెంకటేష్, మూడోవత్ రఘుపతి,లకవాత్ రాజు,మాలోత్ ప్రకాష్ నాయక్ ,భూక్య గజన్ లాల్, తౌటు రాజు,రమేష్ వివిధ గ్రామాల భూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజల క్షేమం కోసం ప్రత్యేక పూజలు

ఇల్లంతకుంట,ప్రభాతవా



భారత సైన్యం మరియు పిఓకే పరిసర ప్రాంతాల్లోని ప్రజలు క్షేమంగా ఉండాలని కోరుతూ బిజెపి నాయకులు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు.అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట, జంగంరెడ్డి పల్లె, వల్లంపట్ల గ్రామ ఆలయాల్లో సైనికులు, ప్రజల మంచిని కోరుతూ పూజలు చేశారు.అనిల్ మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడికి ప్రతికారంగా మంగళవారం అర్ధరాత్రి భారత సైనిక దళాలు ఆపరేషన్ సింధూర్ చేపట్టి విజయం సాధించారని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరిట చేపట్టిన చర్యలో 9 ఉగ్రవాద స్థావరాలు విజయవంతంగా ధ్వంసం చేయడం జరిగిందన్నారు.ఉగ్రవాదులను ఏరి వేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సైనికులు, పరిసర ప్రాంతాల ప్రజలు క్షేమంగా ఉండాలని మొక్కులు తీర్చుకున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, మాజీ అధ్యక్షుడు నాగ సముద్రాల సంతోష్,కొలనూరు ముత్తవ్వ, తుమ్మనపెల్లి కమలాకర్ రావు, పిల్లి గోపాల్, జనగం మాధురి,బిల్ల సతీష్ కుమార్ వనపర్తి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై ఎమ్మెల్యేకు ప్రజల మొర

ఇల్లంతకుంట,ప్రభాతవా

ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమంలో బుధవారం పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు ప్రజల నుండి అనేక వినతులు విన్నవించుకున్నారు. రహీం ఖాన్ పేటలో పీడర్ ఛానల్ నిర్మాణం, సిసి రోడ్లు, డ్రైనేజి, డి1కాలువ ద్వారా ఉప కాలువల నిర్మాణం కోసం భూ సేకరణ, నల్లాల భావి వద్ద ట్రాన్స్ఫర్మర్ లాంటి అనేక సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. మిగతా రెండు గ్రామాల్లో కూడా అనేక సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ముఖ్యంగా రహీంఖాన్ పేట నుండి సిరిసిల్ల వెళ్లే రహదారి నరక కూపంగా మారిందని, వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలనీ ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో పేరుకు పోయిన వరి ధాన్యం తరలింపుపై రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.



# విద్యుత్ భద్రతకు నిరంతరం కృషి చేయాలి

మల్యాల, ప్రభాతవార్త

విద్యుత్ ప్రమాదాల నివారణకు భద్రత పరమైన అంశాలపై ప్రతి ఒక్కరు నిరంతరం పాటుపడాలని జగిత్యాల జిల్లా విద్యుత్ ఎస్ ఈ సాలియా నాయక్ అన్నారు, బుధవారంజగిత్యాల డివిజన్ పరిధిలోనీ మల్యాల మండల విద్యుత్ అధికారులు సిబ్బందితో విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు, ఈ సందర్భంగా విద్యుత్ భద్రత తీసు కోవాల్సిన జాగ్రత్తలు, ప్రామాణికలు వివరించారు. జగిత్యాల డివిజన్ ను విద్యుత్ ప్రమాద రహిత డివిజన్ గా మార్చడానికి అంద రూ కృషిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. అంతేకాకుండా ప్రమాదాలను నివారించడానికి ఫీల్డ్ సిబ్బంది నుండి సీనియర్ అధికారుల వరకు ఉద్యోగులందరి సమిష్టి కృషి అవసరమని, ప్రమాదాలను సమర్థవంతంగా తగ్గించడానికి అన్ని అంశాలలో భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని, నిరంతర శిక్షణ, భద్రతా పద్ధతులను బలోపేతం చేయడం వలన భద్రతా ప్రమాణాలను పెంచగలుగుతున్నామని తెలిపారు. ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీ నంబర్కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్, డి.ఈ టెక్నికల్ గంగారాం, డి ఈ జగిత్యాల రాజిరెడ్డి, ఎడిఈ లు మహేందర్,వరుణ్ కుమార్,ఏఈ లు,సబ్ ఇంజనీర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# కుంటను ఆక్రమించిన వారిపై కేసు కొడిమ్యాల,

ప్రభాతవార్త: జగిత్యాల

జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని కొండాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో గల బూరుగుకుంటను సబ్బనవేని వనిత భర్త అంజయ్య ఇద్దరు కలిసి కుంటను ఆక్రమించి మత్తడి ధ్వంసం చేశారని, నీటిపారుదలను ఆపివేశారని నీటిపారుదల శాఖ ఏఈఈ గంట రాజేష్ కన్నా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఫిర్యాదు మేరకు వారిపై కొడిమ్యాల ఎస్ఐ సందీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# టిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో భూములను దోచుకుంది

**ఎమ్మెల్యే చింతకుంట**

ప్రభాతవార్త-ఎలిగేడు:





టిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తెచ్చి విలువైన భూములను దోచుకుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు బుధవారం ఎలిగేడు మండలం నర్సాపూర్ లాల పల్లె గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు నర్సాపూర్లో ఎమ్మెల్యే చింతకుంట మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి అనే పోర్టల్ తెచ్చి రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు గత టీఆర్ఎస్ పాలనలో ధరణి ద్వారా రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని రైతుల భూ సమస్యలు పరిష్కారం అయ్యే ఆప్షన్ లేకపోవడం వల్ల రైతులు అధికారుల వద్దకు తిరిగిన భూ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణిని గంగలో కలిపి రైతుల భూ సమస్యలు పరిష్కారానికి చొరవ చూపుతామని హామీ మేరకు మేధావుల రెవెన్యూ నిపుణుల సలహాలు తీసుకొని భూభారతి పోర్టల్ తీసుకువచ్చామన్నారు రైతులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సాదా బైనామాల భూ సమస్యలు కూడా పరిష్కారం అవుతాయి అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సన్న వడ్ల బోనస్ పెద్దపెల్లి నియోజకవర్గంలో 59 కోట్ల 62 లక్షలు అందజేశామన్నారు మండలంలో బీటీ రోడ్లకు నిధులు కేటాయించామని త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు ముఖ్యమంత్రి పెద్దపల్లి పర్యటనలు ఇచ్చిన హామీ ప్రకారం పెద్దపల్లి బస్ డిపో ఏర్పాటు అయిందని ప్రతి పల్లెకు బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు ధనవంతులతో సమానంగా పేదలు కూడా సన్నబియ్యం తోనే అన్నం తినాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని అందిస్తున్నామన్నారు ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మొదటి విడతగా ఇరవై ఇళ్లను మంజూరు చేశామని అవి పూర్తి అయ్యాక రెండో విడత మంజూరు చేస్తామన్నారు పారదర్శకత పాటించా లని సూచించారు ఈ కార్యక్ర మంలో ఎలిగేడు సింగిల్విండో చైర్మన్ గోపు విజయభాస్కర్ రెడ్డి ఇన్చార్జి ఆర్డిఓ సురేష్ తహసిల్దార్ బషీరుద్దీన్ నాయకులు సంతోష్ రావు మాజీ సర్పంచులు అర్చన పెల్లి వెంకటేశ్వరరావు తిరుపతి గౌడు మాజీ ఉపసర్పంచి వెంకటేష్ గౌడ్ అశోక్ రెడ్డి రఫీ మాజీ సింగిల్ విండో చైర్మన్ నరహరి సుధాకర్ రెడ్డి ఎలిగేడు సింగల్ విండో డైరెక్టర్ మధుకర్ సత్యం తో పాటు రైతులు ప్రజలు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

యాసంగి పంట కొనుగోలు లో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని శ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్, పెద్దరాత్ పల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో వేగవంతంగా జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. అకాల వర్షాలు వస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నాణ్యమైన ధాన్యం స్టాక్ వేచి ఉండకుండా ఎప్పటికప్పుడు కాంటా వేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు కొనుగోలు కేంద్రాల నుంచి కనీసం 6 నుంచి 8 లారీల వరకు లోడ్ రైస్ మిల్లులకు తరలించాలని , ఎక్కడ హమాలీల , రవాణా వాహనాల కొరత రాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అకాల వర్షాలనేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల వద్ద వర్షం కురిస్తే టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడిసిపోకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహసిల్దార్ జగదీష్ రావు, డిప్యూటీ తహ సిల్దార్ శంకర్, ఏ.డి.ఏ వ్యవసాయ శాఖ అధికారి అంజని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో కష్టపడే వారికి ఏదో ఒక రోజు మంచి గుర్తింపు

## సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయాలి

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్



పెద్దపల్లి, ప్రభాతవార్త:

కాంగ్రెస్‌లో కష్టపడే వారికి ఏదో ఒక రోజు మంచి గుర్తింపు, పదవులు లభిస్తాయని పార్టీ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అధ్యక్షతన జిల్లాల్లోని మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో బుధవారం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర వక్ఫ్ బోర్డు 2చెర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, సంగీతం శ్రీనివాస్ పరిశీలకులుగా హాజరయ్యారు. జాతీయ, రాష్ట్ర పార్టీ నియమావళి మేరకు గ్రామ, మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ కమిటీల నియామకంపై పరిశీలకులు వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ జిల్లాల్లో ప్రశాంతంగా మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి చేస్తామని, మొదట గ్రామ స్థాయి కమిటీలను ఎన్నిక చేసి మండల స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తామని, తద్వారా మెజారిటీ కార్యకర్తల అభిప్రాయం మేరకు పార్టీకి సమయం కేటాయించి పని చేసేవారిని ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు సజావుగా కమిటీల నియామకం పూర్తి చేస్తామని తెలిపారు. క్షేత్ర స్థాయిలో బలమైన నాయకులను కమిటీల్లో ఎన్నిక చెస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి సులువుగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అలంకార ప్రాయంగా పదవులను అంటిపెట్టుకునేవారికి అవకాశాలు రావని, కష్టపడితేనే కార్యకర్తల అభిమానం చూరగొని పదవులు దక్కించుకుంటారని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సంస్తాగత ఎన్నికలు రాష్టానికి మంత్రి శ్రీధర్ బాబు సారధ్యంలో ఆదర్శంగా నిర్వహిస్తామని భరోసా ఇచ్చారు.

# ఘనంగా నాగవెల్లి పట్నం.. అగ్నిగుండాలు

## బీరప్పను దర్శించుకున్న ప్రభుత్వ విప్

చందుర్తి మే 7 ప్రభాతవార్త:



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో జరుగుతున్న బీరప్ప ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు నాగవెల్లి పట్నం, అగ్ని గుండాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా బీరప్పను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బీరప్ప ఆశీస్సులతో మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు, కురుమ సంఘం నాయకులు ఐదు సంవత్సరాలకు ఒకసారి బీరప్ప పండుగను ఘనంగా నిర్వహించుకోవడం శుభ పరిణామం అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంంటి రామస్వామి నాయకులు మ్యాకల పర్శరాములు, మ్యాకల గణేష్, నాగం రాజ మల్లయ్య, ధర్మపురి శ్రీనివాస్, సంత పూరి బాలు, ముస్కు ముకుంద రెడ్డి పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో రైతన్నల ఆందోళన

## కొనుగోలు కేంద్రాలలో పేరుకుపోయిన నిల్వలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:





ఆరుగాలం కష్టించి పండించిన రైతన్నలకు శాపంగా మారింది. అకాల వర్షాలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గంభీరావుపేట మండలంలో మంగళవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యము తడిసి ముద్దయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరిగి, రవాణా కాకపోవడం రైతులకు మింగుడు పడటం లేదు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి 20 రోజులు కావస్తున్నా కొనుగోలు జరగకపోవడం ధాన్యం రాశుల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొని ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగుచేసిన ధాన్యం అకాల వర్షాల మూలంగా తడిసి ముద్దవుతున్నాయని రైతులు దిగాలు చెందుతున్నారు. కొనుగోలు వేగవంతంగా జరగకపోవడం, వర్షం పడిన పలుమార్లు ధాన్యం ఆరబెట్టడానికి సరిపోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. గాలి దుమారంతో వర్షం ఎప్పుడు వస్తుందో తెలియక కంటిమీద కునుకు లేకుండా పోతుందని పలువురు రైతులు వాపోతున్నారు. అధికారులు వేగవంతంగా కొనుగోలు జరిగే విధంగా చర్యలు తీసుకుని, తడిసిన ధాన్యానికి ఎలాంటి తరుగు లేకుండా కొనుగోలు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యుత్ భద్రత వారోత్సవాలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

ఉత్తర విద్యుత్ టీజీ ఎన్ పీడీఎల్ కాల్వ శ్రీరాంపూర్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ భద్రత వారోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా టీజీ ఎంపీడీఎల్ సిఇ అశోక్ మాట్లాడుతూ విద్యుత్ భద్రత పై వినియోగదారులకు అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ ఈ ఆపరేషన్ మాధవ రావు ఏడి ఈ ఏ ఈ సిబ్బంది పాల్గొన్నారు



# ఇండియన్ ఆర్మీ దీటుగా బదులిచ్చింది

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

ఉగ్రవాదులకు ఆపరేషన్ సింధూర్ తో ఇండియన్ ఆర్మీ దీటుగా బదులిచ్చిందని,భారత ఆర్మీ మెరుపు దాడులు చేయడాన్ని స్వాగతిస్తున్నామని,ఆపరేషన్ సింధూర్ దేశానికే గర్వకారణమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆపరేషన్ సింధూర్" పేరిట భారత్ ఆర్మీ చేపట్టిన మెరుపు దాడుల్లో విజయం సాధించిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని మంచిర్యాల చౌరస్తాలో గల ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు ,ప్రార్థనలు నిర్వహించారు.బవహవల్ పూర్ లోని మసూద్ అజర్ స్థావరం సహా 9 ఉగ్రవాదుల స్థావరాలపై భారత దళాలు క్షి పని దాడులు చేశాయని ఆయన తెలిపారు.ఈ దాడిలో లష్కరే తోయిబా, జై ఏ మహమ్మద్ , హిజ్ బుల్ ముజాహిద్దీన్ వంటి భారత వ్యతిరేక ఉగ్రవాద సంస్థల స్థావరాలన్నీ ధ్వంసం అయ్యాయని , 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మీడియా కన్వీనర్ కట్నక లోకేష్, కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్, బిజెపి నార్త్ జోన్ ప్రెసిడెంట్ పాదం శివరాజ్,ఈస్ట్ జోన్ ప్రెసిడెంట్ అవదుర్తి శ్రీనివాస్,చిట్టిబాబు, మాసం గణేష్,మధు, రాము



బత్తిని మహేష్ గౌడ్, పైడి ప్రసాద్ , ఆవునూరు భరత్, కొలిపాక అరవింద్,గడ్డం సందీప్,నిఖిల్,తదితరులు పాల్గొన్నారు..

# ట్రెజరీలో సొమ్ము జమచేయని పంచాయతీ కార్యదర్శి పై చర్యలేవి ?

### వినోదం చూస్తున్న మండల పరిషత్ ఉన్నత అధికారులు

### ఆరు నెలల నుండి స్వంతానికి వాడుకుంటున్న వైనం

### రెండు ఉన్నత వర్గాలుగా చీలిన మండల పరిషత్

చిగురుమామిడి, ప్రభాతవార్త :

ఆరు నెలల క్రితం ప్రజల వద్ద నుండి వసూలు చేసిన ఇంటి, నీటి, నూతన ఇండ్ల నిర్మాణ అనుమతుల నిమిత్తం జమ చేసిన అమోంట్ 18,800 రూపాయలు చిగురుమామిడి మండలం లోని ఓ ప్రముఖ గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి యాథెచ్ఛగా వాడుకుంటున్నా మండల పరిషత్ కార్యాలయ అధికారులకు చీమ కుట్టునట్లు కూడా లేదు. గత అక్టోబర్ 2024 లో 29రోజుల పాటు అదనపు పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన కాలం లో ఈ సంఘటన జరిగింది. సదరు వసూలు చేయబడిన అమోంట్ ప్రభుత్వ ఖాతా ట్రెజరీలో జమ చేయవల్సిన సదరు పంచాయతీ కార్యదర్శి ఆరు నెలలైనా జమ చేయకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. ఇట్టి తాతంగాన్ని ప్రభాత వార్త కథనం ద్వారా బయటకు తెచ్చినప్పటికి సదరు పంచాయతీ కార్యదర్శిని ఓ మండల పరిషత్ అధికారి కాపాడే ప్రయత్నం చేస్తున్నట్లు, ప్రస్తుతం విధి నిర్వహణలో ఉన్న పంచాయతీ కార్యదర్శిని సైతం ఇబ్బంది పెడుతున్నట్లు తెలుస్తోంది. ఆ పీరియడ్ లో కేవలం 29 రోజుల పాటు పని చేసిన కార్యదర్శి పేరు మీద 18000 రూపాయలు బ్లీచింగ్ పౌడర్ వాడినట్లు ప్రస్తుతం ఉన్న పంచాయతీ కార్యదర్శిని చెక్కు రాయాలని ఇబ్బంది చేస్తున్నట్లు సమాచారం. 29 రోజుల కాలం లో 18000 రూపాయల బ్లీచింగ్ పౌడర్ వాడనప్పటికి, వాడినట్లు చెక్కు రాయాలని సదరు మండల పరిషత్ అధికారి ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. శాఖా పర తప్పుడు పనులు చేసిన ఉద్యోగులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారే ఆ కార్యదర్శి ని వెనుక వేసుక రావడం పై ఎన్నో అనుమానాలకు తావు ఇస్తుంది. ఇప్పటికైనా ట్రెజరీ కి జమ కావాల్సిన సొమ్మును రికవరీ చేసి పిమ్మట సదరు పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నట్లు తెలుస్తోంది. మండల పరిషత్ కార్యాలయం లో ఓ ఇద్దరి ఉన్నత అధికారుల కనుసన్న ల్లో రెండు వర్గాలను పెంచి పోషిస్తూ అడ్మినిస్ట్రేషన్ గందరగోళానికి గురి చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శుల గుసగుసలు వినిపిస్తున్నాయి.

# డగ్స్ నిర్మూలన సామాజిక బాధ్యత

### హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి

చిగురుమామిడి, ప్రభాతవార్త:



డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రలో భాగంగా చిగురుమామిడి మండలం లో రెండవ రోజు ముదిమాణిక్యం, రామంచ, చిన్న ముల్కనూర్, కొండాపూర్ గ్రామాలలో జేఏసీ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రోజున అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది .తెలంగాణ సాంస్కృతిక కళాకారుల చైతన్య గీతాల అనంతరం నియోజకవర్గం చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలు, లోకజ్ఞానం లేనటువంటి విద్యార్థులకు, నూతన జీవితాలను ప్రారంభించే యువతకు ఈ డ్రగ్స్ ను అంటిపెట్టుకొని రేపటి దేశానికి పాలకులుగా ,ఉద్యోగులుగా ,రాజకీయ నాయకులుగా ,పారిశ్రామికవేత్తలుగా ఎదగవలసిన యువత అర్థాంతరంగా చనిపోవడం కుటుంబాలలో కడువిషాదాన్ని నింపుతుందని, డ్రగ్స్ తీసుకొని ఆరోగ్యంగా, ఆర్థికంగా, సామాజికంగా కృంగిపోవడం ఈ దేశానికి మంచిది కాదన్నారు. ఒకవైపు దేశానికి పాకిస్తాన్, చైనా, ఆఫ్ఘనిస్తాన్ దేశాలతో యుద్ధం పొంచి ఉంటే మన దేశాన్ని కాపాడుకోవాల్సిన యువత మత్తుకు బానిసలై చనిపోవడం దేశ శక్తిని కోల్పోతున్నాం అని వారు అన్నారు, కాబట్టి పోలీస్, నార్కోటిక్,ఎక్సైజ్ శాఖలు డ్రగ్స్ ని అరికట్టడానికి ప్రయత్నిస్తున్నప్పటికి అది ఇంకా విజృంభించి పల్లెలు దాకా వచ్చింది కాబట్టి సమాజంలో ఉన్న ప్రతి వర్గం పార్టీలకతీతంగా ఏకమై డ్రగ్స్ ను నిర్మూలించినప్పుడే యువత ను కాపాడుకున్న వాళ్ళం అవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, నియోజకవర్గం కోఆర్డినేటర్ ద్యాగల సారయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, లోడీ సంస్థ ప్రతినిధులు ఉప్పుల కుమారస్వామి,గాండ్ల పద్మ,జేఏసీ బాధ్యులు డాక్టర్ ఎదులపురం తిరుపతి, వేముల జగదీష్, తాళ్లపల్లి జగన్ ,తాళ్లపల్లి ప్రభాకర్, ఎర్ర కార్తీక్, సీసీ గంప సంపత్, జగన్ గౌడ్, రమేష్, లక్ష్మారెడ్డి, అచ్చ రవి, గాజుల శ్రీలక్ష్మి ౖ, రాజేశం మాజీ ఎంపిటిసి, బాబు, చిన్న ముల్కనూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూదరి వేణు, సిపిఐ కార్యదర్శి, పైసం లత, మంజుల, వంగర మల్లేశం మాజీ సర్పంచ్, అమృత వర్షిని పంచాయతీ కార్యదర్శి, వేమునూరి సత్తయ్య, బుర్ర ప్రేమలత, తవుటు సుజాత తదితరులు పాల్గొన్నారు..

# కల్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలం మర్దన్నపేట గ్రామంలోని శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు కచ్చకాయల ఎల్లయ్య, మార్కెట్ డైరెక్టర్ గొట్టపర్తి లత, రామచంద్రం, మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా, నాయకులు జగన్మోహన్ రెడ్డి, రవి గౌడ్, పునీత్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## శిశుగృహ నుండి శిశువు దత్తత

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న 5 నెలల ఆడ శిశువును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా హైదరాబాద్ పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు. చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూట్లో పెరుగుతున్న 13 సంవత్సరాల బాబును కరీంనగర్ కు చెందిన పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలన్నారు. రక్త సంబంధీకుల నుండి కూడా చట్టబద్ధమైన దత్తత తప్పనిసరి అన్నారు.అందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం భగత్ నగర్ కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సిడబ్ల్యుసి చైర్పర్సన్ ధనలక్ష్మి ౖ, డిసిపిఓ పర్వీన్, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్విని, సీసీఐ నిర్వాహకురాలు సిరిల్, సోషల్ వర్కర్ రాజేష్ పాల్గొన్నారు.

## సరియైన రేషన్ కార్డు లబ్ధిదారులను గుర్తించాలి

### కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ లో బుధవారం కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ 53, 59,60 డివిజన్ లలో పర్యటించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నేపథ్యంలో అధికారులు చేస్తున్న వెరిఫికేషన్ ను స్వయంగా తనిఖీ చేసి కమిషనర్ పరిశీలించారు.రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపికలో జాబితా ప్రకారం ఇంటింటికి తిరుగుతూ,ఫీల్డ్ లెవల్ లో వెరిఫికేషన్ నిర్వహిస్తున్న తీరును పరిశీలించి,అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.పలు సలహాలు సూచనలు చేస్తూ,ఆదేశాలు జారీ చేశారు.రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక వెరిఫికేషన్ ప్రక్రియ నిబంధనల ప్రకారం వెరిఫికేషన్ చేసి సరైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని అదికారులను ఆదేశించారు.డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ ఇన్స్పెక్టర్ బాధ్యతల స్వీకరణ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ గా నిరంజన్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు.రెండు రోజుల క్రితం జరిగిన బదిలీల్లో రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ ఐజి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొనగా అతని స్థానంలో నిరంజన్ రెడ్డికి పోస్టింగ్ కల్పించారు. బుధవారం కరీంనగర్ కు వచ్చిన ఆయన రూరల్ పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు చేపట్టారు.అనంతరం జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ అలంను, ఉన్నతా ధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు.

## హనుమాన్ జయంతికి ముస్తాబవుతున్న భక్తాంజనేయస్వామి ఆలయం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కేశవపూర్ లో గల 15వ వార్డ్ లో రాబోయే హనుమాన్ జయంతి సందర్భంగా భక్తాంజనేయ స్వామి ఆలయం



ముస్తాబవుతుంది. ఆలయానికి కాంగ్రెస్ పార్టీ 15వ వార్డ్ నాయకుడు పాతకాల ప్రవీణ్ ఆధ్వర్యంలో పెయింటింగ్ వేసి సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆధ్యక్షులు సురేష్, రమేష్, రాకేష్, రాజ్ కుమార్, సంతోష్, నవీన్, సునీల్, ప్రమోద్ పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన యువజన కాంగ్రెస్ నాయకులు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

ఇటీవల జమ్మికుంట మున్సిపాలిటీ ఆస్తి పన్నుల వసూళ్లలో తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచినందుకుగాను కృషి చేసిన జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్ ను యువజన కాంగ్రెస్ కరీంనగర్




జిల్లా ప్రధాన కార్యదర్శులు పింగళి చైతన్య రమేష్, దొడ్డి సంధ్య నవీన్ లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరి మహమ్మద్ సజ్జత్ అలీ, అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు గోస్కుల నాగమణి, ప్రధాన కార్యదర్శి అజయ్, కార్యదర్శులు గొడుగు మానస, రోమాల రాజ్‌కుమార్, పాతకాల రమేష్, మండల అధ్యక్షుడు బొడిగె శ్రీకాంత్, ఉపాధ్యక్షులు వినయ్, శ్యామ్, ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, మహేష్, కార్యదర్శులు రవి, అజయ్, 15వ వార్డు అధ్యక్షులు మైస సురేష్, 22వ వార్డ్ అధ్యక్షులు మొలుగూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హాకీ క్రీడాకారులకు టీ షర్ట్ ల పంపిణీ

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజూరాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ హాకీ క్రీడాకారులు పంజాల జగదీష్, చౌడమల్ల రాజు లు టీ షర్ట్ లను అందజేయగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో హాకీ క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు తోట రాజేంద్రప్రసాద్, హాకీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, హాకీ క్లబ్ మాజీ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, హాకీ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొడిగె తిరుపతి, ఉపాధ్యక్షులు భూసారపు శంకర్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు యేముల రవి కుమార్, సాదుల శ్యాం కుమార్, కోచ్ ఎం. విక్రమ్, మాటూరి రాజేష్, సబ్బని విక్రం, వినయ్, సాయి కృష్ణ, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.




## మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు స్వప్నకు యువజన కాంగ్రెస్ నాయకుల సన్మానం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా తోట స్వప్న నియామకం అయిన సందర్భంగా యువజన కాంగ్రెస్ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో



యువజన కాంగ్రెస్ మహిళ నాయకురాల్లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ జమ్మికుంట మండలంలోని గ్రామ గ్రామాలు తిరిగి ఎక్కువ మంది మహిళలను కాంగ్రెస్ పార్టీలో సభ్యులుగా చేర్పి పార్టీ మరింత బలోపేతానికి రాబోయే స్థానిక సంస్థలలో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా కమిటీ జనరల్ సెక్రెటరీ చైతన్య రమేష్, సంధ్యా నవీన్, సెక్రెటరీ సజ్జు, అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు నాగమణి, ప్రధాన కార్యదర్శి అజయ్, కార్యదర్శులు గొడుగు మానస, రోమాల రాజ్ కుమార్, పాతకాల రమేష్, మండల కమిటి ఉపాధ్యక్షులు వినయ్, శ్యామ్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, మహేష్, కార్యదర్శులు రవి, అజయ్, యువజన నాయకులు ప్రవీణ్, జావీద్, శ్రీకాంత్, భాను, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## తడగొండలో రైతు ముగింట్లో శాస్త్రవేత్తల ముగింపు కార్యక్రమం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం (ఎన్ఎస్ఎస్) ముగింపు కార్యక్రమం, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ఘనంగా జరిగింది. బుధవారం బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల చివరి సంవత్సరం విద్యార్థులు తడగొండ గ్రామంలో మే 1 నుంచి 7 తారీఖు వరకు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కార్యక్రమంను చేపట్టారు. ఈ ఏడు రోజుల పాటు వివిధ కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామ సర్వే, పశు వైద్య శిబిరాన్ని నిర్వహించి పశువుల్లో వచ్చే వ్యాధులు, వాటి నిర్మూలన గురించి తెలిపారు. వయ్యారిభామ దాని నష్టాల గురించి అవగాహన, స్వచ్ఛత హి సేవ, డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాలు చేపట్టారు. వృద్ధ ఆశ్రమంలో సేవ, ఆర్థిక సహాయం అందచేశారు. అంతేకాకుండా, ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ర్యాలీ చేపట్టి వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పట్టు పరిశ్రమ, ఉద్యానవన అధికారి శ్రీమతి లత, వ్యవసాయ పరిశోధన సంచాలకులు (ఎస్‌టిజెడ్) శ్రీలత, బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ సునీత దేవి, అదనపు వ్యవసాయ సంచాలకులు రామా రావు, వ్యవసాయ పరిశోధన కేంద్రం హెడ్, సైంటిస్ట్ డా. ఉషా రాణి, మండల వ్యవసాయ అధికారి ప్రణీత, మండల పశు వైద్య అధికారి సతీష్, జిల్లా ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్, శాస్త్రవేత్త డా. మదన్ మోహన్ రెడ్డి, మండల ఉద్యానవన అధికారి లోకేష్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజశేఖర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ రమేష్, మాజీ జడ్పీటిసి లక్ష్మిపతి, ఎంపిటిసి శ్రీనివాస్ రావు, కోరమాండల్ కంపెనీ ప్రతినిధులు, ఇఫ్కో ప్రతినిధులు బాలాజీ, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ఇంచార్జి డా. మాధవి, డా. అరుణ్ బాబు, విద్యార్థి వాలంటర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## కానిపర్తి గ్రామపంచాయతీ కార్యదర్శి సన్నపు ఆంజనేయులు ఆకస్మిక మరణం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం కానిపర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి సన్నపు ఆంజనేయులు ఆకస్మిక మరణం పొందారు. విషయం తెలుసుకున్న కమలాపూర్ ఎంపీడీవో బాబు వెంటనే స్పందించి ఆంజనేయులు మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఎంపీడీవో బాబు ఆంజనేయులు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ, గ్రామ పంచాయతీ తరపున రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ ఆర్థిక సహాయం దహన సంస్కారాల నిమిత్తం ఉద్దేశించబడింది.

# హుజూరాబాద వార్త



## ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృత్రిమ కాలు అందజేత..

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల పరిధిలోని మడిపల్లి గ్రామానికి చెందిన మ్యాకమల్ల మొగిలి అభాగ్యుడు చాలా కాలం నుండి కార్మికునిగా పనిచేస్తూ ప్రమాదవశాత్తు తన కుడి కాలు కోల్పోవడంతో నరకయాతన పడుతున్నాడు. మొగిలి ఆరోగ్య పరిస్థితిపై గ్రామంలోని పలువురు ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్‌ను సంప్రదించగా, మొగిలి పరిస్థితిని గమనించిన గుణసాగర్ ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ దృష్టికి తీసుకెళ్లగా, మొగిలికి కృత్రిమ కాలును హైదరాబాద్ నుండి తెప్పించి, బుధవారం గుణసాగర్ చేతుల మీదుగా మొగిలికి అందజేసారు. ఇప్పటికే హుజూరాబాద్ డివిజన్ పరిధిలో అనేక మందికి జైపూర్‌కు చెందిన కృత్రిమ కాళ్లు, చేతులు, వీల్ చైర్లతో పాటు నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు విద్య, వైద్యం, ఉపాధి లక్ష్యాలవైపు గత 10 సంవత్సరాలుగా చేయూతనిస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు నిర్వర్యంగా కొనసాగుతున్నాయని గాదె గుణసాగర్ తెలిపారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని అంతర్గం ప్రాంతంలో పుట్టి పెరిగిన పరికిపండ్ల నరహరి తన పుట్టి పెరిగిన జన్మభూమిపై మమకారంతో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ప్రిన్సిపల్ సెక్రటరిగా పనిచేస్తున్న సామాజిక కార్యక్రమాలకు చేయుతనిస్తున్నందుకు గర్వంగా ఉందని ఆయన అన్నారు. తలసేమియా వ్యాధి వల్ల చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు, గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో మెగా వైద్య శిబిరాలు, కంటిచూపు లేని వారి కోసం ఇప్పటికే వేలాది మందికి ఉచిత శస్త్ర చికిత్సలు చేయడం జరిగిందన్నారు. ఆలయ ఫౌండేషన్‌కు మొగిలి కుటుంబం, మడిపల్లి గ్రామస్తులు చేతులెత్తి మొక్కారు.




## అదనపు జిల్లా కోర్టు కోసం కేంద్రమంత్రి బండి సంజయ్ కి వినతి పత్రం

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**

హుజూరాబాద్ లో అదనపు జిల్లా కోర్టు కోసం హుజూరాబాద్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్ అధ్వర్యంలో బుధవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, ఎంపి బండి సంజయ్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలోని కేంద్ర మంత్రి బండి సంజయ్ కార్యాలయానికి బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు వెళ్లి ఆయనను సన్మానించారు. అనంతరం వినతి పత్రం అందజేయగా కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందించి హైకోర్టు దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అదనపు జిల్లా కోర్టు ఏర్పాటుకు ప్రతిపాదనలను పంపిస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే హుజూరాబాద్ బార్ అసోసియేషన్ ను సందర్శిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరి ఎర్రోళ్ల రమేష్, ఉపాధ్యక్షులు నూతల శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, సీనియర్ న్యాయవాది నల్ల భూమిరెడ్డి, న్యాయవాది వంశీ కృష్ణ పాల్గొన్నారు.



# భూభారతితో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**గీత కార్మికులకు కాటమయ్యకిట్లు పంపిణీ**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి ఆర్ ఓ ఆర్ చట్టంతో రైతుల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామనారావు అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి పాల్గొని మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో



రైతులను కష్టాలపాలు చేసిందని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రిటైర్డ్ జిల్లా కలెక్టర్లు తాసిల్దారులతో అనేకమార్లు చర్చించి సీఎం రేవంత్ రెడ్డి భూభారతి చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం పొంది రైతుల ముందుకు తీసుకొచ్చారని పేర్కొన్నారు. సన్నబడ్లకు క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇచ్చే ఘనత ఒక తెలంగాణ రాష్ట్రంలోనే కొనసాగుతుందని ఎక్కడా కూడా లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులు సీడ్ వడ్లను అతి తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. అనంతరం పెద్దపల్లి నియోజకవర్గం లోని మండలాలకు చెందిన గీత కార్మికులకు కాటమయ్య కిట్లను ఎమ్మెల్యే అందజేశారు. షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి ౖ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వేణు, మార్కెట్ కమిటీ చైర్మన్ మి నుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ఎక్సైజ్ సీఐ గురునాథ్, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, సారయ్య గౌడ్, బిరుదు కృష్ణ, దన్ నాయక్ దామోదర్, అబ్బయ్య, ప్రేమ్ సాగర్, తాసిల్దార్ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు

# దేశ వ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయండి

**కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపు**

గోదావరిఖని, ప్రభాతవార్త:

మే 20న దేశ వ్యాప్త సమ్మెను సింగరేణిలో కార్మికులు జయప్రదం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిపై బుధవారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా నాయకులు ఐ.కృష్ణ, తిప్పారపు సారయ్య, సమ్మ్మ రాజయ్య, జి.రాములు, ఏడుకొండలు మాట్లాడారు. కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు కట్టు బానిసలను చేసే నాలుగు లేబర్ కోడ్‌లు మాకొద్దని, కార్మిక చట్టాల జోలికి వస్తే ఐక్య పోరాటాలతో కార్పొరేట్ విధానాలను పాతాళానికి తొక్కి పెడతామని హెచ్చరించారు. కార్మిక వర్గం ఐక్యతతో చేసే ఐక్య పోరాటాలలో కార్మికులంతా భాగస్వాములు కావాలన్నారు. పాలకుల విధానాలను మార్చుకో కుంటే పాలకులనే మార్చే శక్తి కార్మిక వర్గానికి ఉందని, గత పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడి దారులకు అనుకూలంగా మార్చే ప్రభుత్వ విధానాన్ని గత పోరాటాల వారసత్వం స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని మోడీ ప్రభుత్వానికి తగిన



గుణపాఠం చెప్పాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఈ.నరేష్, బి.అశోక్, మాతంగి రాయమల్లు, కిరణ్ కుమార్, చింతల శేఖర్, కుమారస్వామి, దామోదర్ రెడ్డి, ఎస్.రవీందర్, బీరయ్య, ఫయాజ్, బేగ్ తదితరులున్నారు.

# సింగరేణిలో అవినీతి దందాలపై ఉక్కుపాదం

**అవినీతి, అక్రమార్కులపై ధైర్యంగా సమాచారం ఇవ్వండి**

**ఆధారాలతో అక్రమార్కులను పట్టించిన వారికి రూ.10 వేల పారితోషకం**

గోదావరిఖని, ప్రభాతవార్త:

శ్రమకు మారుపేరుగా నిలుస్తూ, దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కొన్ని అరాచక శక్తులను ఇప్పటికే ఏరివేయడం జరిగిందని, ఇంకా ఇటువంటి అవినీతి దందాలు నడిపే వారికి సంబంధించిన, వెనక ఉండి నడిపిస్తున్న వారి సమాచారం తెలియజేస్తే వారిని కూడా ఉక్కుపాదంతో అణిచివేస్తామని సింగరేణి యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించింది. మెడికల్ బోర్డు ప్రక్రియ లో అన్ ఫిట్ చేయిస్తామని, బదిలీలు జరిపిస్తామని, కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన వారిని వైద్య పరీక్షల్లో ఫిట్ చేయిస్తామని, డిప్యూటేషన్లు, ఇంటర్నల్, ఎక్స్ టర్నల్ పరీక్షల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సింగరేణి ఉద్యోగిని మంగళవారం (06.05.2025) అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేసిన నేపథ్యంలో సంస్థ ఈ ప్రకటన జారీ చేసింది. అమాయకులైన కార్మికులను వంచి స్తున్న ఎవరినైనా సరే సంస్థ ఉపేక్షిం చబోదని, కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. అవినీతి చర్యలకు పాల్పడే వారిని, వారికి వెనుక ఉండి సహకారం అందించే వారిని సైతం వదిలిపెట్టే ప్రసక్తే లేదని యాజమాన్యం హెచ్చరించింది. అవినీతికి బలైన బాధితులు, లేదా దీనిపై సమాచారం ఉన్న ఏ ఇతర కార్మికులైన మరియు ఇతరులైన సరే సింగరేణి విజిలెన్స్ శాఖకు తెలియజేయవచ్చని, ఫిర్యాదు దారుల పేర్లను గోప్యంగా ఉంచడమే కాక వారికి సంస్థ పూర్తి రక్షణ కల్పిస్తుందని యాజమాన్యం పేర్కొంది. అలాగే సింగరేణి సంస్థ లో వివిధ పనులు చేయిస్తామని పేరుతో మోసాలకు పాల్పడుతున్న వారి వివరాలు, ఆధారాలు ఇచ్చిన వారికి రూ.10 వేల పారితోషకం కూడా ఇవ్వను న్నట్లు పునరు ద్ఘాటించింది. అదే సమ యంలో సింగరేణి కార్మి కులు తప్పుడు వ్యక్తుల సోపతి పట్టి వక్రమార్గాల్లో పయనించి ఉద్యోగ జీవితాన్ని పాడుచేసుకోవద్దని హితవు పలికింది. ఏరి యాల్లో, గనుల్లో, డిపార్ట్ మెంట్ ల్లో సింగరేణి ఉద్యోగులు లేదా అధికారులు, లేక బయట వ్యక్తులు ఎవరైనా సరే లంచాలు ఆశిస్తున్నట్లయితే వారి వివరాలను విజిలెన్స్ శాఖకు, ఏసీబీకి అందించి పట్టించాలని యాజమాన్యం సూచించింది. అవినీతిని, అక్ర మాలను కూకటివేళ్లతో పెకిలిం చడానికి, సదరు వ్యక్తులను కటకటాల వెనక్కి నెట్టడానికి సింగరేణి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని, సంస్థ పట్ల బాధ్యత గల కార్మికులు ఇందుకు సహకరిం చాలని, సమాచారం అందించాలని యాజ మాన్యం విజ్ఞప్తి చేసింది. గతంలోనూ సింగో ఁణిలో అక్రమాలకు పాల్పడిన పలువురు ఉద్యోగు లపై విచారణ జరిపి డిస్మిస్ చేసిన విషయాన్ని గుర్తుచేసింది. చట్టప్రకారం పలు వురిపై చర్యలు కూడా తీసుకున్నట్లు వెల్లడించింది. ఇకముందు కూడా పారదర్శక సింగరేణి కోసం అక్రమా ర్కులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేసింది. సింగరేణి సంస్థను అవినీతి రహిత కంపెనీగా తీర్చిది ద్దడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని యాజ మాన్యం విజ్ఞప్తి చేసింది. కొత్తగూడెం విజిలెన్స్ శాఖ వారి ఫోన్ నెంబర్ 94911 44104కు సమాచారం ఇవ్వాలని సూచించింది.

# రామగుండం 1వ డివిజన్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్ 1వ డివిజన్ ఆబాది రామగుండంలో ఎన్టీపీసీ సిఎస్ఆర్ నిధులు రూ 6 లక్షలతో ఆర్ఓ ప్లాంట్ నిర్మాణ పనులకు, 14 లక్షలతో వైకుంఠ ధామం ప్రహారీ గోడ నిర్మాణ పనులకు ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణు గోపాల్ రావుతో కలిసి ఎమ్మెల్యే బుధవారం శంకుస్థాపన చేసి శిలాఫలకం ఆవిష్క రించారు. ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణు గోపాల్ రావు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమపథకాల గురించి వివరించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ (ఎఫ్ఎసి) అరుణ శ్రీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, తాజా మాజీ కార్పొరేటర్ బొంతల రాజేష్ పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణ తరగతులు

గోదావరిఖని, ప్రభాతవార్త:

వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వ ర్యంలో 4 నుంచి 15 సంవత్సరాల లోపు పిల్ల లకు ఆర్ట్స్, క్రాఫ్ట్స్, డ్రాయింగ్, పెయింటింగ్ వేస ఁవి ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిం చను న్నట్లు సంస్థ ఫౌండర్ అండ్ ర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న పిల్లలు ఈ నెల 12 తేదీ లోపు ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్ ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 8977748838 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# పెద్దపల్లి వార్త



# ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పని సరి

గోదావరిఖని, ప్రభాతవార్త:

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పని సరి ధరించాలని పలువురు అన్నారు. రామగుండం ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బుధవారం హెల్మెట్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా హెల్మెట్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ దిదురదృష్టవశాత్తు ఏ్కదెనా రోడ్డు ప్రమాదానికి గురైన సమయంలో హెల్మెట్ ద్వారా ప్రాణపాయం తప్పుతుందని అన్నారు. ప్రతి ఒక్కరి ప్రాణం అమూల్యమైందని, రోడ్డు ప్రమాదాల నుండి మన ప్రాణాలను కాపాడుకోవడంలో హెల్మెట్ ముఖ్యపాత్ర పోషిస్తుందని, ప్రభుత్వంగా, పోలీస్ విభాగంగా ప్రజలకు అవగాహన కల్పించడం బాధ్యత మాత్రమే కాదు, మానవీయ విధి కూడా అన్నారు. యువత హెల్మెట్ ధరించడం అవసరమనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ రీజనల్ మెనేజర్, డిసిపి అడ్మిన్ రాజు, గోదావరిఖని ఎసిపి మడత రమేష్, ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, ట్రాఫిక్ సిఐ రాజేశ్వర రావు, ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్, సంతోష్ కుమార్, రామరాజు తదితరులున్నారు.

# డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసు

గోదావరిఖని, ప్రభాతవార్త:

తెలంగాణ సింగరేణి మల్టీపుల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సంగేపు రాజు సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్‌కు 20 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును బుధవారం అందజేశారు. ప్రధానంగా కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, కనీస వేతనం 26వేలు చెల్లించాలని, పర్మినెంట్ కార్మికుల మాదిరి ప్లే డే, పెయిడ్ హాలీ డే, బోనసులను చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, సంస్థలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని తదితర డిమాండ్లను సమ్మె నోటీసులో పేర్కొన్నారు.

# పాకిస్తాన్ పౌరులు అక్రమంగా ఉంటే చర్యలు తీసుకోవాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



పాలకుర్తి మండలంలో అక్రమంగా ఎవరైనా పాకిస్తాన్ పౌరులుంటే చర్యలు తీసుకోవాలని పాలకుర్తి మండల రెవెన్యూ అధికారి బిజెపి పాలకుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పలు వీసాలతో ఉన్న పాకిస్తానీయులు భారత్‌ను విడిచి వెళ్ళిపోవాలని సూచించిందని, ఇచ్చిన గడువు ముగిసిందని, ఇప్పటికీ ఒకవేళ మన తెలంగాణ ప్రాంత వ్యాప్తంగా, పాలకుర్తి మండల ప్రాంతంలో ఎవరైనా పాకిస్థాన్ పౌరులు అనధికారికంగా ఉంటే వారిని వెంటనే గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

# డ్రెస్ కోడ్ నిర్ణయాన్ని సింగరేణిలో అమలు చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

న్యూ ఢల్లీలో కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) అపెక్స్ జెసిసి సమావేశం జరిగిందని, సిఐఎల్ ౖచెర్మన్ పిఎం ప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ!! సమావేశంలో బిఎంఎస్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇన్‌ఛార్జి కొత్త కాపు లక్ష్మారెడ్డి పాల్గొన్నారని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ప్రతి సంవత్సరం ప్రతీ కార్మికునికి మూడు డ్రెస్సులు అందజేయడానికి రూ.12500 నిర్ణయించారని, ఈ నిర్ణయాన్ని సింగరేణిలో కూడా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రజలు ఇబ్బంది పడకుండా సేవలు అందించాలి

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర ప్రభాతవార్త.



గంగాధర మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే తాసిల్దార్ కార్యాలయంలో కులం, ఆదాయ సర్టిఫికెట్ల జారీ, పెండింగ్ మ్యూటిషన్లు, రేషన్ కార్డుల జారీ, భూ సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నెల రోజుల్లో విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా విద్యార్థులు ఇబ్బంది పడకుండా సర్టిఫికెట్లు జారీ చేయాలని సూచించారు. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తుదారులు అర్హులైన వారికి రేషన్ కార్డులు అందజేయాలన్నారు. గంగాధర సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని పరిశీలించి ప్రజలతో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం శిథిలావస్థకు చేరుతుందని ఎమ్మెల్యేకు ప్రజలు వివరించారు. ఏడాది క్రితం నిధులు కేటాయించి భవనానికి మరమ్మతులు చేయించినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి స్వంత భవనాన్ని నిర్మిస్తా మని హామీ ఇచ్చారు. గంగాధర మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు, లబ్ధిదారుల ఎంపిక వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులు అధికారులు పారదర్శకంగా వ్యవహరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇసుక తీసుకు వస్తున్న ట్రాక్టర్లను పోలీసు సిబ్బంది పట్టుకుంటున్నారని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇసుక తీసుకు వెళ్లే ట్రాక్టర్ల నంబర్లు, లబ్ధిదారుల పేర్లు తీసుకొని. ఇసుక తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మధురానగర్ చౌరస్తాలో రోడ్డుపై దుమ్ము పేరుకుపోయి ఇబ్బంది పడుతున్నట్లు స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా రోడ్డును ఎమ్మెల్యే పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత శ్రీనివాస్ రెడ్డి, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమళ్ళ మనోహర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, యూత్ కాంగ్రెస్ చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షుడు వోడ్నాల యగ్నేష్, నాయకులు వేముల అంజి, ముద్దం నగేష్, దాతు అంజి, బైరిశెట్టి సంపత్, కర్ర కార్తీక్ రెడ్డి, ఆకుల అంజయ్య, గంగాధర ప్రవీణ్, పెంచాల చందు, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్‌లకు సన్మానించిన ఎస్ఐ

మల్యాల, ప్రభాతవార్త




మల్యాల పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న యామ మహేందర్ మల్యాల సర్కిల్ పరిధిలోని కొడిమ్యాల్ పోలీస్ స్టేషన్ కి, ఏ,



సత్యనారాయణ జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌కి బదిలీ అయ్యారు, ఈ సందర్భంగా మల్యాల స్టేషన్ లో సక్రమంగా విధులు నిర్వహించి సేవలందించినందుకు గాను బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్ మహేందర్, సత్యనారాయణ లను మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ సన్మానించారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి మండల ఆర్యవైశ్య సంఘంఆధ్వర్యంలోవాసవికన్యకా పరమేశ్వరిమాత పుట్టినరోజు సందర్భం గా ఆలయం లో విశేష పూజలు, అభిషేకాలు, ఒడి బియ్యం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘం నాయ కులు,సభ్యులు, మహిళా మణులు అందరూ పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం దాత ఇరుకుల్ల భాగ్యలక్ష్మి శ్రీ వెంకటేశ్వర్లు దంపతుల సహకారం తో అన్నప్రసాద వితరణ చేశారువీరిని ఆర్యవైశ్య మండల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

## వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ అధ్యక్షునిగా గుర్రం రాజేందర్ రెడ్డి

చొప్పదండి, ప్రభాతవార్త



చొప్పదండి పట్టణానికి చెందిన మాజీ సర్పంచ్ రైతు గుర్రం రాజేందర్రెడ్డి వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ అధ్యక్షునిగా నియామకం అయ్యారు చొప్పద ండి రామడుగు గంగాధర మండలాల అధ్యక్షునిగా ఈయన విధులను నిర్వర్తించనున్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా సంపూర్ణ సహకారాల ను అందిస్తానని సాంకేతిక వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామని అన్నారు తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేద విద్యార్థులకు సదిశ ఫౌండేషన్ చేయూత

### విద్యార్థులకు కార్పొరేట్ ఇంటర్ కళాశాలలో ప్రవేశాలు

చొప్పదండి ప్రభాతవార్త




సదిశ ఫౌండేషన్ నిరుపేద విద్యార్థులకు చేయూతను అందించి వారి విద్యాభివృద్ధి కి మేమున్నామని భరోసా కల్పించింది గత పది సంవత్సరాలుగా ఎందరో విద్యార్థులకు ఈ సదిశ ఫౌండేషన్ ఆపన్న హస్తంగా నిలిచింది ఈ నేపథ్యంలో ప్రతిపగలిగిన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న మూడు రాష్ట్రాలలోని విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ ను నిర్వహించి ప్రతిపగల విద్యార్థులను కార్పొరేట్ కళాశాలలో సదిశ ఫౌండేషన్ చేర్పిస్తున్నారు ఈ దిశగా ఈ విద్యా సంవత్సరంలో పలువురు ఇంటర్మీడియట్ విద్యార్థులను పలు జూనియర్ కళాశాలలో చేర్పించారు. సదిశ ఫౌండేషన్ గత పది సంవత్సరాలుగా 3 రాష్ట్రల్లోని ఆరు జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు మాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించి ప్రతి సంవత్సరం ప్రతిభ కలిగిన విద్యార్థులను ఎంపిక చేసి ప్రముఖ కార్పొరేట్ కాలేజీల్లో ఇంటర్ రెండు సంవత్సరాల చదువుకు అయ్యే ఫీజు హాస్టల్ వసతి ని పూర్తిగా ఉచితంగా అందజేస్తున్నామని సంస్థ నిర్వాహ కూలు తెలిపారు. అందులో భాగంగా సదిశ మాథ్స్ టాలెంట్ టెస్ట్ 2024 నవంబర్ లో నిర్వహించిన పరీక్షలో కరీంనగర్, వరంగల్ , ఖమ్మం జోన్ లో ప్రథమ స్థానం లో నిలిచిన 46 మంది విద్యార్థులను ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రముఖ కళాశాలలో చేర్పించారు అని సదిశ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ గోవర్ధన్ రెడ్డి నవీన్ రెడ్డి, ప్రవీణ్ ,జోన్ ఇంచార్జి లు పవన్ , రవి , నరేంద్ర సింహా, సతీష్ గారూ తెలిపారు. ప్రతిభ గలిగిన ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలకు ఉచితంగా విద్యను అందించేందుకు పిల్లల తల్లిదండ్రులు సదిశ ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# చొప్పదండి వార్త



## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి గురుపూజ

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని శ్రీ హరిహర క్షేత్రంలో ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి గురుపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. 332 ఆరాధన గురుపూజ మహోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్చారణతో,ఘనంగా నిర్వహించారు. ఉదయం పంచామృతాలతో శ్రీమాత గోవిందమ్మ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి శ్రీ రామ సత్యనారాయణ స్వామి శ్రీ భక్త ఆంజనేయ స్వామి లకు అభిషేకం నిర్వహించారు. తొమ్మిది గంటలకు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామికి గురుపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం హోమ కార్యక్రమాలను నిర్వహించి మధ్యాహ్నం అన్న ప్రసాదవితరణ చేశారు. అశేష భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయినారు.

## ఆపరేషన్ సింధూర్ సాహసోపేత నిర్ణయం

### బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయ

చొప్పదండి ప్రభాతవార్త,



పహల్గాం ఉగ్రవాద దాడిని ఖండిస్తూ భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో 9 ఉగ్రవాద స్థావరాల పై దాడి చేసి 30 మంది ఉగ్రవాదులను మట్టుపెట్టడం సాహ సోపేత నిర్ణయం అని, బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనా రాయణ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులపై మొదలు పెట్టిన యుద్ధం విజయవంతం కావాలని భారత దేశ సైనికులకు ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం కలగకూడదని దేశ ప్రజలందరూ కోరుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరుకున్నారు పహల్గాం దాడిలో ఉగ్రవాదులు పురుషులను మాత్రమే ఎంచుకొని కాల్చి చంపి ఎందరో మహిళల నుదుటి సిందూరం తుడిచేసిన కారణంగానే ఆపరేషన్ సింధూర్అని నామకరణం చేశారని ఇది కేవలం ఆరంభం మాత్రమే అని ఇలాంటి చర్యలకు పాల్పడితే మోడీ ప్రభుత్వం దేనికైనా వెనకాడబోదని అన్నారు. ఈ ఆపరేషన్ విజయవంతం అవ్వడానికి భారతప్రభుత్వం ఏ పిలుపునిచ్చిన భారత సైన్యానికి మరింత బలాన్ని చేకూర్చే విధంగా దేశ ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని అన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త.



మండల పరిధిలోని ఆర్నకొండ మాజీ ఎంపీటీసీ కోమల రాజేశం తండ్రి మృతి చెందడంతో చొప్పదండి మాజీ శాసనసభ్యులు రవిశంకర్ ఆ కుటుంబాన్ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ మాజీ జడ్పిటిసి మాచర్ల సౌజన్య వినయ్ కుమార్ పలువురు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు

# బీరప్ప ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

**బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి వికాస్‌రావు**

చందుర్తి మే 7 ప్రభాతవార్త:




బీరప్ప ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేములవాడ నియోజక వర్గ బిజెపి పార్టీ ఇన్చార్జి చెన్నమనేని వికాసరావు అన్నారు, చందుర్తి మండలం జోగాపూర్ గ్రామం లో బుధవారం జరిగిన బీరప్ప నాగవెల్లి పట్నాల కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే కట్టలింగంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి తదనంతరం కట్ట లింగంపేట గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా వికాస్ రావు మాట్లాడుతూ బీరప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు. పెద్దమ్మతల్లి ఆశీస్సులు కూడా ప్రతి ఒక్కరిపై ఉండాలన్నారు, ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ చందుర్తి మండల అధ్యక్షులు మొకేలే విజయేం దర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పొంచెట్టి రాకేష్, మాజీ జెడ్పీటీసీ నాగం కుమార్, జోగాపూర్ మాజీ సర్పంచ్ మ్యాకల పర్శరాములు, మ్యాకల గణేష్ చందుర్తి మాజీ ఉప సర్పంచ్ చిర్రం తిరుపతి నాయకులు జీవన్, జలంధర్, గంగరాజు, బొర్గాయ తిరుపతి, లోకోజు సతీష్, పాటి సుధాకర్, పత్తిపాక శ్రీనివాస్, అర్బన్ మండల అధ్యక్షులు శేఖర్, రూరల్ మాజీ అధ్యక్షులు జక్కుల తిరుపతి, రంజిత్, మహేందర్ రెడ్డి, ఏంజల శ్రీనివాస్, శ్రీహరి, సిరికొండ తిరుపతి, గుడిపల్లి హరీష్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో తడిసిన ధాన్యం... నేలరాలిన మామిడికాయలు

### తెగిపడిన విద్యుత్తు తీగలు

చందుర్తి, మే7 ప్రభాతవార్త:





చందుర్తి మండల కేంద్రంతో పాటు మర్రిగడ్డ, ఎన్గల్ గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడిసి ముద్ద యింది. లింగంపేట సనుగుల రహదారిలో చెట్లు విరిగి విద్యుత్ స్తంభాలపై పడడంతో కరెంటు వైర్లు నేలకొరిగాయి. ప్రజలు ఎవరు సమయానికి అక్కడ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. విద్యుత్ వైర్లు తెగిపోవడంతో లింగంపేటలో విద్యుత్ సరఫరాకు అంత రాయం ఏర్పడింది, బుధవారం సిబ్బంది విద్యుత్ మరమ్మతులు చేపట్టారు. ఈదురు గాలులకు గ్రామాల్లో మామిడికాయలు నేలరాలయి, ఏది ఏమైనా వడగాళ్ల వాన ఈదురుగాలుల తో రైతులకు నష్టం వాటిల్లింది.

## వైద్య బృందానికి కలెక్టర్ అభినందనలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లా ఆసుపత్రిలో క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సుల్తానాబాద్ కు చెందిన నిట్టూరి మానస అనే మహిళకు గతంలో రెండు సీజేరియన్ ఆపరేషన్‌లు జరిగాయని, గర్భ సంచిలో పెద్ద గడ్డలతో మహిళ తీవ్రమైనా కడుపు నొప్పి తో బాధ పడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిందని,!! మహిళకు అవసరమైన పరీక్షలు చేసి, మే 7న గైనకాలాజిస్ట్ డాక్టర్ స్రవంతి జనరల్ సర్జన్, డాక్టర్ సాయి ప్రసాద్ లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమర సింహ రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్, డాక్టర్ రామం, డాక్టర్ స్వాతి, డాక్టర్ సౌరయ్యా కలిసి ఆ మహిళకు లాప్రోస్కోప్ హిస్టక్టమ్ సర్జరీ విజయవంతంగా చేశారని తెలిపారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.



## అక్రమంగా ఉన్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.



దేశంలో అక్రమంగా ఉన్న పాకిస్తాన్ పౌరులను గుర్తించి చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. బిజెపి కొనరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. భారత ప్రభుత్వం ఇచ్చిన గడువు ముగిసిన ఇప్పటికీ వివిధ వీసాలతో కొనరావుపేట మండల పరిధిలో ఉన్న పాకిస్తాన్ వారిని గుర్తించే కార్డెన్ సర్చ్ నిర్వహించి చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్‌కర్ బాలాజీ, మహిళా మోర్చ అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, డిస్టిక్ కౌన్సెల్ మెంబర్ గుట్ట రామచంద్రం, గోపాడ సురేంద్ర రావు, జింక వెంకటి, బైరగోని సురేష్, ఎడ్ల సుధాకర్, తీగల రవీందర్, తీగల జయశ్రీ, వెలిశాల రవీందర్, విజయ్, చీకటి మధు, దుర్గం తిరుపతి, దిలీప్, జితేందర్ రెడ్డి, జెలేందర్, తాళ్లపల్లి విజయ్ తదితరులున్నారు.

## కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న చల్మెడ

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలం మర్దన్నపేట గ్రామంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ 25వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినర్సింహ రావు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి, సెస్ తిరుపతి, మల్యాల దేవయ్య, చంద్రయ్య గౌడ్, వంశీకృష్ణ, మల్లేష్, శ్రీనివాస్ గౌడ్, పర్శ రాములు, శ్రీనివాస్, గోపాల్ తదితరులున్నారు.

## కాసర్ల పోచమ్మ భూమయ్య జ్ఞాపకార్థం డప్పుల పంపిణీ

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో కీర్తిశేషులు కాసర్ల పోచమ్మ భూమయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారుడు కాసర్ల రాయమల్లు బుధవారం దళితులకు డప్పులు పంపిణీ చేసినారు రాయమల్లు తన తల్లితండ్రుల జ్ఞాపకార్థాన్ని అందరిలో నిలపడానికి డప్పులు పంపిణీ చేసి ఆదర్శంగా నిలిచారు డప్పులు పంపిణీ చేసిన కాసర్ల రాయమల్లును దళిత సంఘాల నాయకులు ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి బండారి వసంత కుమార్ డాక్టర్ మాటేటి రాజు మంద కుమార్ స్వామి దళిత సంఘాల నాయకులు మాజీ ఉపసర్పంచ్ రాచర్ల రాజేశం మాట్ల రాములు రాచర్ల రమేష్ మాట్ల రాజేశం రాచర్ల సారయ్య మాట్ల రాజేశం రాచర్ల సారయ్య తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ వార్త

## చందుర్తిలో ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

### -ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్

చందుర్తి మే 7 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో కొలువు దీరిన శ్రీ షిర్డి సాయిబాబా ఆలయ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ప్రతి సంవత్సరం ఆలయ వార్షికోత్సవాన్ని మే 7 తేదీన ఘనంగా నిర్వహిస్తారు ఇదే గ్రామానికి చెందిన పుల్లూరి భూమయ్య 34 సంవత్సరాల క్రితం తన సొంత డబ్బులతో ఆలయాన్ని నిర్మించారు, అప్పటినుండి ప్రతి సంవత్సరం ఆలయ వార్షికోత్సవం జరుగుతుంది, ఆలయ వార్షికోత్సవానికి పుల్లూరి భూమయ్య తనయుడు పుల్లూరి మల్లేశం అన్ని ఏర్పాట్లు చేశారు, వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమం, సత్యనారాయణ స్వామి పూజ నిర్వహించారు, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు, పుల్లూరి మల్లేశం దంపతులు హోమం, సత్యనారాయణ స్వామి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు, వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని భక్తులకు మల్లేశం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, సాయిబాబాను ఆలయ చైర్మన్ పొంచెట్టి తిరుపతి స్థానిక నాయకులు తిప్పని శ్రీనివాస్, చింతపటి రామస్వామి, ముస్కు ముకుంద రెడ్డి, గోట్టే ప్రభాకర్, పులి సత్యం, మార్త సత్తయ్య, దారం చంద్రం, డిస్ రవి తో పాటు పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు

## జోగాపూర్ బీరప్ప ఉత్సవాల్లో చల్మెడ

చందుర్తి మే 7 ప్రభాతవార్త:



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో జరుగుతున్న బీరప్ప ఉత్సవాలకు బుధవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ ్మనరసింహారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు, ఈ సందర్భంగా లక్ష్మీ ్మనరసింహారావు బీరప్పకు ప్రత్యేక పూజలు చేశారు, చెల్మడ వెంట జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, నాయకులు చిలుక పెంటయ్య, మరాటి మల్లిక్, బైరగోని రమేష్, ఈర్లపల్లి రాజు, రమేష్ రావు, శ్రీనివాస్, చంద్రయ్య గౌడ్, మల్యాల దేవయ్య, దుమ్ము అంజిబాబు, కమలాకర్ రావు, లింగంపల్లి కరుణాకర్, నరేష్, లక్ష్మీ ్మనారాయణ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు, అలాగే జడ్పీ మాజీ చైర్ పర్సన్ తుల ఉమా, కురుమ సంఘం రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశం బీరప్పను దర్శించుకున్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

.నూతనకల్..మే 07 ప్రభాతవార్త

..ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలోని పాలేరు వాగుపై 3.48 కోట్ల వ్యయంతో నిర్మించే చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ చెక్ డ్యామ్ ల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరగడంతోపాటు రైతులకు వ్యవసాయానికి కావలసిన సాగునీరు అందుతుందని తెలిపారు.

# ధాన్యం కొనుగోలులో జాప్యం చేయవద్దు

- రోజుకు 6 నుంచి 8 లారీల ధాన్యం తరలించాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తనిఖీలు

ముత్తారం, ప్రభాతవార్త.





ధాన్యం కొనుగోలులో జాప్యం చేయవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. ముత్తారం మండలంలోని ముత్తారం, మచ్చుపేట, పారుపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన ధాన్యం కొను గోలు ప్రక్రియను వేగవం తంగా చేపట్టాలని సూచిం చారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నాణ్యమైన ధాన్యం కొను గోలు కేంద్రాల వద్ద నిల్వ ఉండకుండా ఎప్పటి కప్పు డు కాంటా వేసి మిల్లులకు తరలించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రం నుంచి 6 నుండి 8 లారీల వరకు ధాన్యం లోడ్‌ను తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద తార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హామాలీల, రవాణా వాహనాల కొరత లేకుండా చూసుకోవాలని అన్నారు.

### జాతీయ రహదారి పనులను పరిశీలించిన కలెక్టర్

ముత్తారం మండల హెడ్ క్వార్టర్‌లో జరుగుతున్న వరంగల్-మంచిర్యాల జాతీయ రహదారి సిఎన్‌జి పనులను కలెక్టర్ పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న చెల్లింపులను వెంటనే పూర్తి చేసి, ఎలాంటి అవంతరాలు ఎదురవ్వకుండా పనులు శరవేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ముత్తారం తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపిడిఓ సురేష్, ఎడిఎ వ్యవసాయ శాఖ అధికారి అంజని తదితరులున్నారు.

## చిరు వ్యాపారులకు మజ్జిగ పంపిణీ

రామగిరి ప్రభాతవార్త:



సెంటనరీ కాలనీ అంగడి బజార్‌లో బుధవారం రోజు చిరు వ్యాపారులకు, కొనుగోలుదారులకు శ్రీ సత్యసాయి సేవా సమితి ఎయిట్ ఇంక్లైన్ లైన్ కాలనీ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎస్ ఎం ఎస్ ప్లాంట్ ఆఫీసర్ నూక రమేష్ చేతుల మీదుగా ప్రస్తుత ఉన్న ఎండ తీవ్రతల వల్ల వర్తకులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తమ వంతుగా సహాయ పడాలనే ఉద్దేశంతో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ మేకల మారుతి యాదవ్ హాజరై మాట్లాడుతూ ఎండాకాలంలో వేడివల్ల చాలామందిలో మైకం, భయం, వికారం వంటి లక్షణాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయటికి వెళ్లకూడ దని, ముఖ్యంగా పగటిపూట 12 గంటల నుంచి 3 గంటల వరకు ఇల్లు లేదా కార్యాలయంలో ఉంటే మంచిదన్నారు. ఈ సమయంలో సూర్య కిరణాల వేడి ఎక్కువగా ఉంటుందని, అలసిపోయి కిందపడిపోవడం, చంచలంగా అనిపించడం, మతిస్థిమితం కోల్పోవడం , ఒక్కోసారి ప్రాణాల సైతం కోల్పోవడానికి కారణం అవుతుంటాయి కాబట్టి చాలా జాగ్రత్తలు తీసుకో వాలని కోరారు. ఒకవేళ తప్పని పరిస్థితుల్లో ఎండలో బయటకు వెళ్లవలసి వస్తే కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోనీ వడదెబ్బ నుంచి మిమ్మల్ని మీరు పూర్తిగా సురక్షి తంగా కాపాడుకోవచ్చని తెలిపారు. ఇంటి నుంచి బయలుదేరే ముందు ఒక గ్లాసు నిమ్మరసం, చల్లని పాలు, మజ్జిగ తాగాలని సత్యసాయి సేవ సమితి వారు చేస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమం చాలా అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి సభ్యులు భాస్కర్, సమ్మయ్య, స్వరూప, రాజ్యలక్ష్మి ృ మరియు షాపింగ్ కాంప్లెక్స్ సభ్యులు పాల్గొన్నారు.

## సి గ్రేడ్ ఆపరేటర్లకై ఇంటర్వ్యూ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియా వకీల్ పల్లి గనిలో ఉన్న కంటిన్యూస్ మైనర్ యంత్రానికి అర్హత కలిగిన ఉద్యోగులకు సి గ్రేడ్ ఆపరేటర్ ఎంపికకై ఏజెంట్ కార్యాలయంలో బుధవారం ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలో అర్హత కలిగిన ఇద్దరు ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వకీల్ పల్లి గని ఏజెంట్ ఏ.నెహ్రూ, ఏరియా ఇంజనీర్ నరసింహా రావ్, డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, గని మేనేజర్ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభినందనలు తెలిపిన ఎంఇఓ

ముత్తారం, ప్రభాతవార్త.



గురుకుల పాఠశాలలో సీటు సాధించిన ముత్తారం మండలం జిల్లెల్లపల్లి పాఠశాలకు చెందిన విద్యార్థులను మండల విద్యాధికారి ఎన్.హరిప్రసాద్ అభినందించారు. బుధవారం జిల్లెల్లపల్లి ప్రభుత్వ పాఠశాలను ఎంఇఓ సందర్శించారు. ఈ సందర్భంగా సమ్మర్ క్యాంప్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం గురకుల పాఠశాలలో సీటు సాధించిన విద్యార్థులు శ్రీనిధి, రిచిత, రిత్విక్, అరుణ్, అభినాష్, కార్తీక్, ప్రధానోపాధ్యాయులు కుల్ల రాజేందర్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంపల్లి ప్రధానోపాధ్యాయుడు దుస మల్లయ్య, వాలంటీర్ మమత ఉన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ జయంతి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద కన్యకా పరమేశ్వరీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు గడ్డం శ్రీధర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి అనంతుల సంతోష్, ఉపాధ్యక్షుడు లింగ ఉమా శంకర్, ఎల్లంకి సత్యనారాయణ, బీరవెల్లి మురళీధర్, మల్యాల వెంకట రాజం, కోటగిరి మారుపతి, కోటగిరి అంజి ప్రసాద్, ఎల్లంకి రాజు, కోటగిరి సంతోష్ తదితరులున్నారు.

# మంథని వార్త



## మే డే స్ఫూర్తితో ఉపాధి హామీ పథకం రక్షణకై పోరాడుదదాం

మంథని రూరల్ ప్రభాతవార్త:



మేడే వారోత్సవాలలో భాగంగా బుధవారం మంథని మండలంలో రెడ్డి చెరువులో జరుగుచున్న ఉపాధి హామీ పని ప్రదేశం వద్ద ఉపాధి కూలీలతో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్మికుడు ఆకుల మల్లేష్ జెండాను ఆవిష్కరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ ఆనాడు అమెరికాలోని చికాగో నగరంలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా 8 గంటల పని దినాల కోసం జరిగిన పోరాటంలో అమరుల రక్తతర్పణమే ఈ ఎర్రజెండా అని అన్నారు మే డే స్ఫూర్తితో ఉపాధి హామీ పథకం రక్షణకై కూలీలంత ఐక్యమై ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, సూరయ్యపల్లి కాకర్లపల్లి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన దళిత బంధు నాయకులు

రామగిరి ప్రభాతవార్త:



మంథని నియోజకవర్గానికి చెందిన దళిత బంధు కమిటీ సభ్యులు, నాయకులు బుధవారం హైదరాబాదులో ఎమ్మెల్సీ కవిత ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగాదళిత బంధుపై పలు అంశాలు వివరించి, త్వరలోనే హైదరాబాదులో దళిత బందుపై రాష్ట్రవ్యాప్తంగా సమావేశం పెడతామని కల్వకుంట్ల కవితక కు వివరించినట్లు దళిత బందు కమిటీ నాయకులు ఒక ప్రకటన తర్వాత తెలిపారు. కవిత మాట్లాడుతూ దళిత లబ్ధిదారులకు న్యాయం చేకూరుస్తానని అలాగే మీకు న్యాయం జరిగేంత వరకు మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ దళిత బంధు అధ్యక్షుడు ఊట్ల శ్రీను, మంథని నియోజకవర్గ కోఆర్డినేటర్ గద్దల శంకర్ పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్.అంబేద్కర్ లా కాలేజీలో అవగాహన ఒప్పందం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కాలేజీలో కంపాస్ లా అసోసియేట్స్, తరుణి ఫౌండేషన్‌లతో అవగాహన ఒప్పందం కార్యక్రమం ఘనంగా జరిగింది. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కంపాస్ లా అసోసియేట్స్ వ్యవస్థాపకురాలు ప్రియ అయ్యంగార్, తరుణి ఫౌండేషన్ వ్యవస్థాపక, కార్యనిర్వాహక ౘడెరెక్టర్ డాక్టరేన మమత రఘువీర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్యాట్రన్‌లుగా డాక్టర్ జి.సరోజా (కరస్పాండెంట్) పాల్గొన్నారు. ఈ అవగాహన ఒప్పందం విద్యార్థులకు న్యాయ విద్య, సామాజిక న్యాయం పరంగా మేలు కలిగించేలా కొత్త అవకాశాలను తీసుకురానుందని తెలిపారు.

# ధర్మారం మండలంలో ఘనంగా కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

ధర్మారం ప్రభాతవార్త



ధర్మారం మండలంలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరము వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి సందర్భంగా ఈరోజు ధర్మారం వైశ్య భవన్ లో జయంతి కార్యక్రమం మరియు సామూహిక సత్యనారాయణ వ్రతము వేద పండితులు కాట్నపల్లి శ్రీనివాస శర్మ వారి మంత్రోత్స వాలతో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు ముగించుకొని స్వామివారి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందించారు. ఈ కార్యక్రమానికి విరాళ దాతలు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సిరిపురం సత్యనారాయణ అన్నదానము పూజ సామాగ్రి జైన రాజమోళి, శిర, బీరెల్లి రాజకుమార్, విరాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు మల్యాల శ్రీనివాస్, సెక్రెటరీ గడ్డం శ్రీనివాస్, ట్రెజరర్ గుంత సతీష్, వాసవి క్లబ్ జాయింట్ సెక్రటరీ కొల్లూరి కిషోర్, తిలీది డైరెక్టర్ ఎలగందుల అశోక్, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు తాటిపల్లి వంశీ . బీరెల్లి రామ్మోహన్ చేన్న భూమయ్య , అరవ పెల్లి రవీందర్. సిరిపురం హనుమాన్లు . సిరిపురం సత్యం. పడకంటి నరసయ్య . పందరి సెట్ . వెల్గటూర్ తిలీది డైరెక్టర్ పాత రాజేశం. యాంసాని రమేష్ గుప్తా, మాడురీ ఆంజనేయులుపైడ సాగర్ . పైడా శ్రీనివాస్ చీకటి మల్ల సంతోష్ ఈగం ప్రసాద్ రాయించు రమేష్, కొమరవెల్లి నాగరాజు ఆర్యవైశ్య మహిళా మణులు ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## వైభవంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు

ధర్మపురి, ప్రభాతవార్త.

ధర్మపురి క్షేత్రంలోని గోదావరి నది సమీపానగల వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో గురువారం అమ్మవారి జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఉదయం వేళలో వాసవి మాతకు అభిషేకం, అర్చన, హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వందలాదిమంది మహిళలు కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి అన్నదానం కార్యక్రమం చేపట్టగా భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి నిత్యాన్న సత్రం నిర్వాహకులు, వైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్.అంబేద్కర్ లా కాలేజీలో అవగాహన ఒప్పందం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కాలేజీలో కంపాస్ లా అసోసియేట్స్, తరుణి ఫౌండేషన్‌లతో అవగాహన ఒప్పందం కార్యక్రమం ఘనంగా జరిగింది. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కంపాస్ లా అసోసియేట్స్ వ్యవస్థాపకురాలు ప్రియ అయ్యంగార్, తరుణి ఫౌండేషన్ వ్యవస్థాపక, కార్యనిర్వాహక (డైరెక్టర్ డాక్టరేన మమత రఘువీర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్యాట్రన్‌లుగా డాక్టర్ జి.సరోజా (కరస్పాండెంట్) పాల్గొన్నారు. ఈ అవగాహన ఒప్పందం విద్యార్థులకు న్యాయ విద్య, సామాజిక న్యాయం పరంగా మేలు కలిగించేలా కొత్త అవకాశాలను తీసుకురానుందని తెలిపారు.

## మెటుపల్లి డివిజన్ పరిధిలో ఉన్న రోహింగ్యాలను తరలించాలి

మెట్ పల్లి, ప్రభాతవార్త:

మెటుపల్లి డివిజన్ పరిధిలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్య ముస్లిం లను గుర్తించి, వెంటనే వారి దేశాలకు పంపించాలని బిజెపి మెటుపల్లి పట్టణ, మండల, మల్లాపూర్ మండల నాయకులు డిమాండ్ చేస్తూ, పట్టణంలోని ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో పాకిస్థాన్ లో ఉగ్రవాద స్థావరాలపై భారతదేశ ఆర్మీ దాడులు చేయడంపై పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద నాయకులు పటాసులు పేల్చి సంబరాలు జరిపారు. ఈసందర్భంగా బిజెపి మెట్ పల్లి పట్టణ, మండల, మల్లాపూర్ మండల అధ్యక్షులు బొడ్ల రమేష్, కొమ్ముల రాజపాల్ రెడ్డి, గోపిడి శ్రీనివాస్ రెడ్డి లు వేర్వేరుగా మాట్లాడుతూ..మెట్ పల్లి డివిజన్ ప్రాంతంలో అనేకమంది పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్య ముస్లింలు ఉన్నారని, వారిని వెంటనే గుర్తించి వారి స్వదేశాలకు పంపించాలని అన్నారు. అలాగే గత నెలలో పహల్గం లో భారతీయులపై జరిగిన మారణకాండ పై ప్రత్యేక దృష్టి సారించిన కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్య ముస్లింలను దేశం నుండి వారి స్వదేశాలకు వెళ్లవలసినదిగా ఆదేశించడం జరిగిందన్నారు. బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నరేందర్ రెడ్డి, నాయకులు దొనికెల నవీన్, పందిరి నాగరాజు, గజ్జి శ్రీను, గడ్డం సత్తక్క, గడ్డం నర్సా రెడ్డి, మారు జనార్దన్ రెడ్డి, బత్తిని శంకర్ గౌడ్, జంగిటి శ్రీధర్, కాటిపల్లి సురేష్ రెడ్డి, గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విహెచ్ పి నాయకులు మర్రి భాస్కర్, పోహార్ తుకారాం, బిజెపి నాయకులు తొగిటి రమేష్, సుంకే అశోక్, బొడ్ల నాగేష్, భాస్కర్, అలిశెట్టి రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాగమయ్య దేవాలయంలో నవగ్రహ పూజలు

ధర్మపురి, ప్రభాతవార్త.



ధర్మపురి క్షేత్రంలోని నంది విగ్రహం సమీపానగల నాగమయ్య దేవాలయంలో నిర్వహిస్తున్న నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు బుధవారం వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం వేళలో దేవాలయంలో యోగిని, క్షేత్రపాలక, వాస్తు, నవగ్రహ పూజలు, హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. కొరిడె చంద్రశేఖర్ శర్మ, కొరిడె రఘునాథ్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇట్టి కార్యక్రమంలో వేద పండితులు కాసర్ల వంశీకృష్ణ, సంగనభట్ల దిలీప్ శర్మ, పాలెపు చంద్రమోళి శర్మలు పూజలు నిర్వహించగా స్థానిక భక్తులు హాజరై పూజల్లో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలి డిఇఓ మాధవి

ఓదెల ప్రభాత వార్త :



ఓదెల మండలంలోని విద్య వనరుల కేంద్రాన్ని సందర్శించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల మీద డీఈవో మాధవి సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డిఇఓ మాధవి మాట్లాడుతూ 10వ తరగతి ఫలితాలు, సమ్మర క్యాంప్ లు, సప్లిమెంటరీ పరీక్ష లకు ముందస్తు చర్యలు, వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థులకు అందించాల్సిన దుస్తులు మరియు పాఠ్య పుస్తకాలు, అమ్మ ఆదర్శ పాఠశాల ఆధ్వర్యం లో జరుగుతున్న భవన నిర్మాణ్నా, పాఠశాల భవనాలకు రంగులు వాటి పనులు ఎలా జరుగుతున్నాయో తెలుసుకొని వీలైనంత తొందరగా వాటిని పూర్తి చేసి బడి బాట సమయానికి అన్ని సిద్ధం అయ్యే విధంగా ప్రణాళిక తో ముందుకు వెళ్లాలని సూచనలు చేశారు పాఠశాల విద్యార్థులకు అందించే దుస్తులు కుడుతున్న మహిళా గ్రూపు సంఘాలను కలిసి ప్రత్యక్షంగా పని ఎలా జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో ఓదెల మండల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఓదెల మండల ఎంఈఓ వై రమేష్ ను మండల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరిని అభినందించారు. ఈ సమావేశం లోఎంఈఓ ఎర్ర రమేష్ క్లస్టర్ హెడ్మాస్టర్లు లక్ష్మీ త్మ నారాయణ ఎట్టం శ్రీనివాసులు సిఆర్పిలు ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు సిసిఓ మరియు ఐఆర్టి టీచర్ గాయత్రి ఏపిఎం లతా మంగేశ్వరి పాల్గొన్నారు.

## నృసింహాలయంలో సహస్ర కలశాభిషేకం

ధర్మపురి, ప్రభాతవార్త.



ధర్మపురి శ్రీ లక్ష్మీ త్మనరసింహస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న స్వామివారి జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయంలో సహస్ర కలశాభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు, వేద పండితులు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించిన అనంతరం స్వామివారికి పురుష సూక్త, శ్రీ సూక్త, సహస్రనామార్చన పూజలు, పంచోపనిషత్తులతో అభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సహస్ర కళాశాభిషేకం నిర్వహించారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, చిలుముల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం లో వాసవి మాతా జయంతి



గొల్లపల్లి, ప్రభాతవార్త :

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనం లోని వాసవి మాత ఆలయం లో చైర్మన్ చాడ సత్తయ్య ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పాలాభిషేకం అనంతరం వేద మంత్రోచారలతో హోమం నిర్వహించారు. మహిళలు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు తీర్థప్రసాదాలు స్వీకరించారు కార్యక్రమంలో సంఘ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



భవిష్యత్తు కాలజ్ఞాన ప్రబోధ కర్త శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాన్ని గొల్లపల్లి మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం లో ఘనంగా నిర్వహించారు. వైశాఖ శుద్ధ దశమి జీవ సమాధిని పురస్కరించుకొని బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు భాస్కరాచార్యులు, సత్యనారాయణ చార్యులు స్వామివారికి అభిషేకం నిర్వహించి న అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ కోటి భూమయ్య, ఎదులాపురం లక్ష్మణ చారి, సంఘ సభ్యులు రాజా గణేష్, రాజన్న, పెద్దన్న, వంశీకృష్ణ, మల్లేశం, మహిళలు పాల్గొన్నారు

# కట్టుదిట్టంగా పట్టణ అభివృద్ధి పనులు చేపట్టాలి

**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-పెద్దపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులపై సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా పెద్దపల్లి పట్టణ అభివృద్ధి పనులను కట్టుదిట్టంగా చేపట్టాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత కలెక్టరేట్‌లో పెద్దపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, సీవరేజ్ లైన్ మొదలగు మౌలిక వసతుల పనులు పూర్తి చేశామని అన్నారు. త్రాగు నీటి సరఫరా పకడ్బందీగా ప్రతి ఇంటికి జరుగుతుందో లేదో పరిశీలించి 15 రోజులలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటికి లబ్ధిదారుని పేరుపై విద్యుత్ మీటర్ కనెక్షన్ ఇవ్వాలని, మే 20 నాటికి లబ్ధిదారులకు ఇండ్లు అందించేందుకు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి 2 బిహెచ్‌కే ఇంటికి పైప్ లైన్ ద్వారా త్రాగు నీరు అందాలని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద 25 కిలో మీటర్ల పైప్ లైన్, 3 ట్యాంకులు, 2 వేల ఇండ్లకు కనెక్షన్ మంజూరు జరిగిందని, వీటిని సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. పట్టణంలో చేపట్టిన సిసి రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులపై నివేదిక అందించాలని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో పట్టణ ప్రగతిని అంచనా వేస్తూ ప్రతి రోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్ సూచించారు. వేసవి కాలంలో పట్టణంలో ఎక్కడా కూడా త్రాగు నీరు ఇబ్బంది రావద్దని, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మే చివర నాటికి పెద్దపల్లి పట్టణంలో ఎక్కడా డార్క్ స్పాట్ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దపల్లి టౌన్‌లో కమర్షియల్ కార్యకలాపాలు జరుగుతున్న భవనాలు, ప్రజల నివాసాల నుంచి వసూలు చేసే ఆస్తి పన్నును సమీక్షించుకోవాలని, సంవత్సరానికి కనీసం 6 కోట్ల రూపాయల ఆస్తిపన్ను వసూలు జరిగేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో ఉన్న లేఔట్ ప్రతిపాదనల పై కలెక్టర్ చర్చించారు. పట్టణంలో ఎక్కడా కూడా అక్రమ లేఔట్ ఉండటానికి వీలు లేదని కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మున్సిపాలిటీ నుంచి తీసుకున్న అనుమతి కంటే అధికంగా ఫ్లోర్ నిర్మించే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణపై కలెక్టర్ సమీక్షిస్తూ, తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా సేకరించడంపై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. డిసెంబర్ 31 వరకు 100శాతం సేగ్రిగేషన్ సాధ్యం కావాలని అన్నారు. ప్రజల ముందే చెత్త వేసి తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడంలో మున్సిపల్ సిబ్బంది పడుతున్న ఇబ్బందులను చూపించాలని, వేరు వేరుగా చేసి మున్సిపల్ సిబ్బందికి అందించే ప్రజలను సన్మానించాలని అన్నారు. పట్టణంలో ఎక్కడా విద్యుత్ 3వ వైర్ లేకుండా ఉండటానికి వీలు లేదని అన్నారు. పట్టణంలో 3వ విద్యుత్ వైర్ పెండింగ్ ఉన్న చోట్ల వెంటనే చేపట్టాలని అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి పనుల్లో భాగంగా అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్ షిఫ్టింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మున్సిపల్ అధికారులతో విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**-భూసమస్యలను అధికారులు వెను వెంటనే పరిష్కరించాలి**
**-కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:





భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా జిల్లాలోని పైలట్ మండలంలోని గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా బుధవారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఎక్లాస్ పూర్, రాయికల్ గ్రామాలలో గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన సదస్సులకు కలెక్టర్ హాజరయ్యారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే అన్ని మండలాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సైదాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాతిపదికన ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబై నామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్‌బి లో చేర్చిన భూముల సమ స్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబం ధించిన దరఖా స్తులు స్వీకరిస్తు న్నామని తెలిపారు. భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సుల్లో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. భూ భారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్లో కూడా అప్లై చేసుకోవచ్చని అన్నారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫా ర్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ కోరారు. భూ సమస్యలను పరిష్కరించుకుని, భూ వివాదాలు లేని గ్రామాలుగా పల్లెలను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను సైదాపూర్ మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పైలెట్ మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు పూర్త య్యాక, జిల్లాలోని మిగతా అన్ని మండలాలలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. ఈ సదస్సులో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీఓ మహేశ్వర్, తహసిల్దారులు కనకయ్య, శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### బాధితులకు తక్షణమే
# న్యాయం జరిగేలా కృషి చేయాలి

**విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి**
**మెట్పల్లి,కోరుట్ల పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ**
**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

మెట్ పలి, కోరుట్ల,ప్రభాతవార్త:



పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించి,బాధితులకు తక్షణమే న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.మెట్పల్లి,కోరుట్ల పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈసందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో 5ఎస్ అమలు చేసిన తీరును,విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు.అలాగే పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ,పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్,రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ,స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలని ఎస్ ఐ లకు సూచించారు.స్టేషన్ పరిధిలోని పాత నేరస్తుల పై నిఘా ఉంచాలని,నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు,ప్రజలతో పోలీసులు సత్సంబంధాలను మెరుగుపరచుకోవాలన్నారు. ప్రజలకు,యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాలపై,వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి,ప్రజల్లో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు.తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ఆక్సిడెంట్ జోన్ లుగా,బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి,రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు.ఎస్పీ వెంట డిఎస్పి రాములు,మెటుపల్లి సి.ఐ అనిల్ కుమార్,మెటుపల్లి,కోరుట్ల ఎస్.ఐ లు కిరణ్ కుమార్,శ్రీకాంత్ లు ఉన్నారు.

### రైతులు పండించిన ధాన్యం
# చివరి గింజ వరకు కొని తీరుతాం

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

మల్యాల, ప్రభాతవార్త:



రైతులు పండించిన ధాన్యం దళారుల పాలు కాకుండా ప్రభుత్వం గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు, బుధవారం ఆయన మల్యాల మండలంలో అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో తడిచిన ధాన్యాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిపక్షాల మాటలు విని రైతులు ఆందోళన చెందవద్దని, అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని తేమ శాతంతో సంబంధం లేకుండా కొనుగోలు చేసేందుకు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని రైతులకు భరోసా ఇచ్చారు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వేగవంతం చేసి ధాన్యాన్ని వెనువెంట మిల్లులకు తరలించాలని సూచించారు, ఆయనతోపాటు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ నాయకులు నేరెళ్ల సతీష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు